సంపుటం 11 సంచిక 101

రిజిస్టర్ నెం. 45 స్థాపితం 1892

# గోలకొండపత్రిక

28-4-58 హైదరాబాదు బుధవారం

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి ఎం. ఏ.

4 పేజీలు 7 నయాపైసా

100847

## జయప్రకాశ్ ఐరోపా పర్యటన

వచ్చే సోమవారంనాడు ప్రియాణం

బొంబాయి, ఏప్రిల్ 22

భూదాన నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ వచ్చే సోమవారంనాడు భార్యాసమేతంగా ఐరోపా పర్యటనకు బయలు దేరబోతున్నారు. శ్రీ జె.పి. భార్యకు యీమధ్యనే కామెర్లవ్యాధి సంభవించినయమైంది. వీరిరువురూ స్విట్జర్లండులో పదిందినాలు విశ్రాంతి తీసుకుంటారు. లండన్‌నుండి శ్రీ జె.పి. ఐరోపా పర్యటన మే మూడో వారంనుండి ప్రారంభమౌతుంది.

## ఢిల్లీనుండి ఆఫీసుల తరలింపు

1600మంది ఉద్యోగులు ఇతర ప్రాంతాలకు వెళ్లవలసి. ఆవశ్యకత

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22

భారత రాజధాని ఢిల్లీనగరం నుండి కొన్ని కార్యాలయాలను ఇతర నగరాలకు తరలించడంవల్ల 1600 మంది ఆఫీసర్లు ఇతర ఉద్యోగులు ఢిల్లీ వదలి వెళ్లాల్సి రాగలదని నేడు లోకసభలో పబ్లిక్ వర్క్స్ మినిస్టర్, నల్లగొండ జిల్లా మంత్రి శ్రీ జె.పి. రెడ్డి తెలియబరిచారు.

ఈ ఆఫీసుల తరలింపువల్ల 1 25 చదరపుటడుగుల స్థలము 800 ప్రభుత్వోద్యోగుల నివాస యూనిట్లు ఖాళీకాగలవు. ఇంకా ఉద్యోగులు ఉంటున్న ఇతర ఇళ్లు అనేకంకూడా ఖాళీ అగలవని తెలుస్తున్నది. (యు.పి.ఐ)

# భారతదేశ భవిష్యత్తుకు పునాదిశక్తి సమైక్యజాతీయతభావమే

## చైనా కారణంగా ఇండియా-టిబెట్ వ్యాపార మాంద్యం

### లోకసభలో ప్రధాని నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22

భారత ప్రధాని నెహ్రూ నేడు లోకసభలో ఒక ప్రశ్నకు జవాబిస్తూ ఇండియా - టిబెట్ వ్యాపారం విషయమై చైనా ప్రభుత్వ విధానం గతంలోనికి వలె లేదన్నారు.

దీనివలన టిబెట్‌తో మన వ్యాపారం కొంత మందగించినది. అయితే ఈపరిస్థితి త్వరలో మెరుగు కావచ్చు.

టిబెట్—ఇండియా వ్యాపారం చైనావ్యాపారప్రయోజనాలదృష్ట్యా మందగించినదా అని శ్రీ బారువా ప్రశ్నించగా చైనావ్యాపారప్రయోజనాలు గాక చైనా ప్రభుత్వప్రయోజనాల దృష్ట్యా అది మందగించినదని నెహ్రూ అన్నారు. చైనాలో ప్రయివేటు వ్యాపారం ఏమీ లేదన్నారు.

ఇండో - టిబెట్ వ్యాపారంమందగించిన కారణాల్ని దర్యాప్తు చేయిస్తారా అని ప్రశ్నించగా టిబెట్‌లో రవాణాలు సరిగా ఉండని కారణంగా యిట్టి దర్యాప్తు అంత తేలిక కాదని నెహ్రూ అన్నారు. 60, 70 మైళ్ళ దూరంలో నున్న ప్రదేశానికి వెళ్ళడానికి నెలపడుతుంది.

## నిజాంచక్కెర ఫ్యాక్టరీ వ్యవహారాలు

### పరిశీలనకు న్యాయవిచారణ అవసరమని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి

హైదరాబాద్, ఏప్రిల్ 22

నిజాం చక్కెర ఫ్యాక్టరీ మేనేజిమెంట్ వ్యవహారాల్ని పరిశీలించి పెరిగిపోతున్న అవినీతి, వ్యర్థంగాఅవుతున్న ఖర్చుల్ని నిరోధించడానికి న్యాయవిచారణను ఏర్పాటుచేయవలసిందిగా ఫ్యాక్టరీ మజ్దూర్ సంఘం ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిని కోరుతున్నది.

సంఘాధ్యక్షుడు శ్రీ ఎస్. బి. గిరి ముఖ్యమంత్రికి సమర్పించిన మెమోరాండంలో మేనేజిమెంటువారు కార్మికులలో కుల,మత తత్వాలను పెంపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. మేనేజిమెంట్ కార్మిక నాయకులకునష్టాన్ని కలిగిస్తూ పోటీ సంఘాన్ని ప్రోత్సహిస్తున్నదని కూడా ఆయనన్నారు.

నిజాం చక్కెర ఫ్యాక్టరీ దేశంలో కెల్లా పెద్దది. సుమారు 15000 మంది కార్మికులు యిక్కడ పనిచేస్తున్నారు. ఈకంపెనీలో అధికభాగం షేర్లు రాష్ట్రప్రభుత్వానివి.

ఈప్రదేశంలోనే సహకార ప్రాతిపదికపై మరో చక్కెర ఫ్యాక్టరీ, న్యూస్‌ప్రింట్ ఫ్యాక్టరీలను నెలకొల్పవలసిందిగా ఈ మెమోరాండం ముఖ్యమంత్రిని కోరుతున్నది.

ఫ్యాక్టరీ నిర్వహణలో కార్మికులకు కూడా ప్రాతినిధ్యమిచ్చి సోషలిస్టు వ్యవస్థ చేయవలసిందిగా ఆ మెమోరాండం కోరుతున్నది.

కార్మికుల అభ్యర్థనల్ని వివరిస్తూ చౌకధాన్యం డిపోలను నెలకొల్పాలనీ కార్మికులకు మరిన్ని యిండ్లను నిర్మించాలనీ ఫ్యాక్టరీప్రాంతంలో హైస్కూలు పోలిటెక్నిక్‌లను నెలకొల్పాలనీ శ్రీ గిరి వివరించారు.

## 28 న నగరానికి శ్రీ బూరుల రాక

### వారంరోజుల కార్యక్రమం

హైదరాబాద్, ఏప్రిల్ 22

కేరళ గవర్నర్ శ్రీ బూర్గుల రామకృష్ణారావు ఏప్రిల్ 28 న హైదరాబాద్ వస్తున్నారు.

ఆయన యిక్కడ ఉండే వారములోజులలోషాద్‌నగర్ వెళ్ళి భారత సేవక సమాజ్ శిక్షణ శిబిరములో పాల్గొని, మహబూబ్ నగరంలోవిద్యుచ్ఛక్తికి ప్రారంభోత్సవం చేస్తారు. హైదరాబాద్‌కు 100 మైళ్ళదూరములోగల రాయిపూర్ కృష్ణానదిపై వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు.

మే 3, 4 తేదీలలో విజయవాడ వెళ్ళి ఎ.ఐ.ఆర్. పిల్లల కార్యక్రమములోనూ, హిందీ ప్రచారసభసమ్మేళనంలోనూ పాల్గొంటారు.

హైదరాబాద్‌లోని శ్రీకృష్ణదేవరాయాంధ్రభాషానిలయంలో స్వర్గీయ సురవరం ప్రతాపరెడ్డి చిత్రపటాన్ని ఆవిష్కరిస్తారు.

తెలుగులోనికి అనువదించబడిన "నారాయణీయం" అనే మలయాళం పుస్తకం ఒక సమావేశంలో ఆయనకు అంకిత మివ్వబడుతుంది.

.....

### మహిళల శిక్షణ శిబిరాలు

హైదరాబాద్, ఏప్రిల్ 22

ఎ.ఐ.సి.సి. మహిళా విభాగపు ఉత్తర్వుపై మహిళా డి.సి.సి.ల శిక్షణ శిబిరం మే లోనూ, ఎం.సి.సి.ల శిక్షణ శిబిరం జూన్‌లోనూ ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రారంభించబడుతాయి.

LET Fashions CARE for your Clothes

## శాస్త్రజ్ఞులు. విద్యార్థులు ఇది మరువరాదు

### భారతరక్షణమంత్రి శ్రీ వి.కె. కృష్ణమీనన్ ఉద్బోధ

బెంగుళూరు, ఏప్రిల్ 22

"భారతదేశ సమైక్యతా ప్రాతిపదిక అతి ముఖ్యమైన అంశం. ఇది దృష్టిలో ఉంచుకొని శాస్త్రజ్ఞులు, విద్యార్థులు మెలగాలని కోరుతున్నాను. ఏదో ఒక వర్గానికిగాని భాషకుగాని విశ్వాసపాత్రంగా ఉండడంకాదు కావలసింది, నిస్వార్థంగా యావద్భారతదేశంకన్న ఏదో ఒక ప్రాంతం ఎక్కువనుకొనే తత్వం వదులుకోవాలి." అని కేంద్ర రక్షణమంత్రి శ్రీ వి.కె. కృష్ణమీనన్ నేడిక్కడఇండియన్ ఇన్‌స్టిట్యూటాఫ్ సైన్స్‌లోప్రసంగిస్తూఅన్నారు

భారతదేశ పరిస్థితిని ప్రస్తావించి శ్రీ మీనన్ ఇప్పుడు అంతర్జాతీయ రాజకీయాల నడుమ ఇండియా చిక్కుకున్నదన్నారు. మన మాటకు ఏ మాత్రమైనా ఇంచుక విలువ ఉంటున్నదంటే మనం ఒక సమైక్య శక్తిగా పనిచేసి దేశానికిస్వాతంత్ర్యాన్ని సముపార్జించుకున్నాం కనుకనే అని శ్రీ మీనన్ అన్నారు. సత్యం పునాదిగా అహింసాయుధాన్ని ఉపయోగించి జాతిపిత మహాత్మాగాంధీ నాయకత్వాన మనం స్వాతంత్ర్య సమరంలో విజయులం కావడం ప్రపంచానికొక గురుత్వం ఆపాదించే అవకాశాన్ని యిచ్చిందని ఆయన పేర్కొన్నారు.

అందువల్ల జాతీయతా భావం మన దేశానికి పునాది, అంతేకాక స్వాతంత్ర్య స్ఫూర్తి కూడాను అని శ్రీ మీనన్ అన్నారు. ఈ జాతీయతా భావంవల్ల అమితమైన శక్తి మనకు అనిపించింది. ఇంతకు పూర్వభూతమైన జాతీయతను నిలుపుకోలేకపోతే మనకు భవిష్యత్తు ఉండదు అని శ్రీ మీనన్ అన్నారు.

స్వాతంత్ర్యానంతరం భారతదేశంలో శాస్త్రపరిశోధనలకు తగు ప్రాముఖ్యం కల్పింపబడినందుకు శ్రీ మీనన్ హర్షం వెల్లడిస్తూ డా॥ సి. వి. రామన్ డా॥ హెచ్. భాభాలకృషిని అభినందించారు. భారతీయ శాస్త్రజ్ఞులు ప్రపంచ పరిగణన పొందారు. ప్రపంచ అణుశక్తి కమిషన్ అధ్యక్షుడుగా శ్రీ భాభా ఎన్నుకోబడ్డారు. ఇది భారతదేశానికి గర్వకారణం అని శ్రీ మీనన్ ప్రస్తావించారు.

ఇక్కడ శ్రీ మీనన్ ఇండియన్ ఏర్‌ఫోర్స్ అధికారుల సభలో కూడా ప్రసంగిస్తూ ప్రస్తుత దేశార్థిక పరిస్థితుల దృష్ట్యా ఎన్ని పరికరాలు వీలయితే అన్ని పరికరాలు మన దేశంలోనే ఉత్పత్తిచేస్తూ వీలున్నంతవరకు స్వయం సమృద్ధతను సాధించాలని ఉద్బోధించారు.

మన సైనిక దళాలుపరాయి దేశాల మీద సాహస కృత్యాలు జరుపడానికి ఉద్దేశింప బడలేదనీ విస్తృతమైన మన సరిహద్దుల రక్షణేవాటి ప్రధానోద్దేశమనీ శ్రీ మీనన్ తిరిగి స్పష్టం చేశారు. దేశం నలుమూలల నుండి వచ్చిచేరిన వారంతా కలిసి దేశరక్షణకు పని చేయడం చూస్తే మనసాయుధ దళాలు దేశసమైక్యతకు చిహ్నంగా తోస్తాయని శ్రీ మీనన్ పేర్కొన్నారు.

(యు. పి. ఐ)

## ఎగువసభకు ఎన్నికలు

### జూన్‌లో మూడోవారంలో; చురుగ్గా ఏర్పాట్లు

హైదరాబాద్, ఏప్రిల్ 22

ఆంధ్రప్రదేశ్ ఎగువసభకు ఎన్నికల నిమిత్తం ఏర్పాట్లన్నీ చురుగ్గా సాగుతున్నాయని అధికార వర్గాల ద్వారా తెలుస్తున్నది. 90మంది సభ్యులుండే ఎగువసభకు ఎన్నికలు జూన్ మూడోవారంలోనో పాల్గొనారంలోనో జరుగుతాయి, ఫలితాలు వెంటనే ప్రకటింపబడుతాయి.

ఎన్నికల్ల కమీషనర్ అంగీకారానికై ఎన్నికల బైలెటిబిల్ పంపబడినది. వచ్చేనెల రెండో వారాంతానికి నామినేషన్‌ల వ్యవహారం ముగిసి సరిగా ఎన్నికలకు నెలరోజుల వ్యవధి ఇవ్వబడుతుంది. ఎన్నికలకు వ్యక్తి పేర్కొనుటేగాక పద్ధతి చాలా మంచిదనిపించి నప్పటికీ జనాభా తక్కువగా ఉండే చెనుకబడిన ప్రాంతాల్లో పోలింగ్ బూత్‌ల ఏర్పాటు అనవసర వ్యయమనిపించే పరిస్థితుల్లో రాష్ట్రప్రభుత్వం ఎన్నికల కమిషన్‌తో ఆలోచించి పోస్టల్ ఓటుపద్ధతిని అమలుపరచడానికి తలపోస్తున్నది.

ఎగువసభలో యీ దిగువ విధంగా సీట్లు ఉంటాయి: గ్రాడ్యుయేట్లు 8, టీచర్లు 8, స్థానికసంస్థలు 31, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నుకొనే సీట్లు 31. గవర్నర్ నామినేషన్లు 12.

అవసరమయితే ప్రతి తాలూకా లేదా సబ్‌తాలూకాలో టీచర్లకొక ప్రత్యేక పోలింగ్ బూత్ ఉంటుంది. అలాగే గ్రాడ్యుయేట్లు, స్థానికసంస్థలకు కూడా.

ప్రాంతాల వారీగా గ్రాడ్యుయేట్ల వివరాలు ఇలా ఉన్నాయి: సర్కార్లు 9861 (3 సీట్లు). రాయలసీమ 3603 (2 సీట్లు). తెలంగాణా 5397 (3సీట్లు). టీచర్ల వివరాలు ఇవి: సర్కార్లు 7463 (4 సీట్లు). రాయలసీమ3468 (2సీట్లు). తెలంగాణ 2663 (2సీట్లు).

(ఎ. ఎన్.ఎస్-)

## జనాభా కంట్రోలు జరగాలంటే బ్రహ్మచార్లపై పన్నుండరాదు

### లోకసభలో డా॥ సుశీలా నయ్యర్ సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22

ఈనాడు ఆదాయపు పన్ను చట్టం ప్రకారం తమ ఆదాయ వర్గంలో బ్రహ్మచారులు వివాహితులకన్న ఎక్కువ ఆదాయపు పన్ను కట్టుతున్నారని పేర్కొంటూ కాంగ్రెసు సభ్యురాలు డా॥ సుశీలా నయ్యార్ నేడు లోకసభలో ఆదాయం పన్ను వ్యవహారంలో బ్రహ్మచార్లకు, వివాహితులకు మధ్య గల తేడాను తొలగించాలని కోరారు.

ఫైనాన్స్ బిల్లుపై ఆమె ప్రసంగిస్తూ దేశంలో జనాభా కంట్రోలు జరగాలంటే బ్రహ్మచారులమీద పన్నుండకుండా చూడాలని సూచించింది. అంతేకాక పిల్లల చదువు ఖర్చుగా పన్ను వర్తించని మొత్తం ఏడాదికి పిల్లవాడికి రు. 1200వరకూ పెంచాలనీ ఇద్దరు సంతానం వరకే యీ ఖర్చు పన్నునుండి మినహాయింపబడే నిబంధన ఉంచవచ్చునని ఆమె సూచించింది.

## హైదరాబాద్ భవన నిర్మాణ నిపుణులకు సౌదీ బహుమానం

### రియాధ్‌లో యూనివర్సిటీ నిర్మాణానికి ప్లాను తయారు చేసినందుకు

హైదరాబాద్, ఏప్రిల్ 22

సౌదీఅరేబియారాజధాని రియాధ్‌లో ఒక విశ్వవిద్యాలయ భవన నిర్మాణానికిగాను ప్లానులు పంపించిన 21 దేశాలనుండి సౌదీఅరేబియాప్రభుత్వం 5 దేశాల భవన నిర్మాణ నిపుణులు పంపిన ప్లానుల్ని ఎంపిక చేసుకుంది. ఈ ఐదుదేశాల భవన నిర్మాణ నిపుణులకు ఐదేసి వేల రియల్స్ చొప్పున బహుమానాలు ఇవ్వబడుతాయి.

ఈ ఎంపికైన ప్లానుల్లో హైదరాబాద్ నిపుణులు పంపిన ప్లాను ఒకటి ఉంది. ఈ హైదరాబాద్ నిపుణులజట్టు తయారు చేసినప్లాను శ్రీ ఘయుద్దీన్ (చీఫ్ టౌన్ ప్లానరీ) పర్యవేక్షణలో తయారైంది.

(యు.పి.ఐ)

## ఏకనగరంగా గుంటూరు విజయవాడల అభివృద్ధి

### గుంటూరులో పౌరసన్మానానికి జవాబిస్తూ ముఖ్యమంత్రి ఆకాంక్ష

గుంటూరు, ఏప్రిల్ 22

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, ప్లానింగ్ మంత్రి శ్రీ వి.బి. రాజులకు సన్మానార్థం గుంటూరు పురపాలక సంఘ అధ్యక్షులు శ్రీ నడింపల్లి లక్ష్మీనరసింహారావు అధ్యక్షతన మున్సిపల్ కార్యాలయంవద్ద స్వాగతసభ జరిగింది.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డికి మునిసిపాలిటీ తరపున శ్రీ నడింపల్లి లక్ష్మీనరసింహారావు స్వాగతపత్రాన్ని సమర్పించారు.

గుంటూరులో విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయమనీ,హైకోర్టు బెంచిని నెలకొల్పుమనీ,స్టేడియం నిర్మించుమనీ, స్వాగతపత్రంలో కోరడమయినది.

శ్రీ ఆర్.కె.వి ప్రసాద్ గుంటూరులో స్టేడియం నిర్మాణానికి భూవసతిని ఇప్పించుమని మెమొరాండం సమర్పించారు.

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి స్వాగత పత్రానికి కృతజ్ఞత తెల్పుతూ, హైదరాబాదు, సికింద్రాబాదు నగరాలవలె అనతికాలంలోనే గుంటూరు విజయవాడ నగరాలు ఒక మహానగరంవలె ఏకం కాగలవనీ, పురపాలకాధ్యక్షులైన శ్రీ నడింపల్లి లక్ష్మీనరసింహారావు పట్టుదల, కార్యశూరత్వంగల వ్యక్తి అనీ, ప్రజలందరు ఆయనకు శక్తివంచన లేకుండా తోడ్పడాలనీ, అపుడు ఎన్ని చనులయినా నగరాభివృద్ధికి జరుగగలవనీ, ప్రభుత్వం గూడా శక్తివంచన లేకుండా సహాయం చేస్తుందనీ అన్నారు.

"స్టేడియం కావాలనిఅంటున్నారు. కాని రాష్ట్రం అంతటికి ఒకే స్టేడియం ఉంటే బాగుటుంది. ఇక క్రికెట్ అసోసియేషను విషయం. రాష్ట్రంలో ఇవి రెండు అసోసియేషనులు ఉన్నవి. అలాగాక ఒకటి ఉండటం వాంఛనీయం. దేశమంతా కలిసిపోయిన ఈ సమయంలో రెండు చోట్ల స్టేడియములు కావాలనటం, రెండు క్రికెట్ అసోసియేషనులు ఉండటం సమంజసంగాలేదు. ముందు ఈ సమస్యలను పరిష్కరించుకోండి, అపుడు ప్రభుత్వం స్టేడియం విషయం ఆలోచన చేస్తుంది. స్టేడియం మాత్రం అవసరమే. కాదనటంలేదు."

రాష్ట్ర బడ్జెటుకి మునిసిపాలిటీ నగరాలనుండి ఏంధనం వస్తున్నదనే ప్రశ్నలు తరచు అసెంబ్లీలో వినవస్తున్నవనీ, అయినా అన్ని మునిసిపాలిటీలు బాగా పడవలసిందేననీ, దేని ప్రత్యేకత దానికి ఉన్నదనీ ముఖ్యమంత్రి అన్నారు.

అనంతరం శ్రీ నడింపల్లి లక్ష్మీనరసింహారావు వందన సమర్పణతో సభ సమాప్తమయింది.

(ఒ. వి.)

## చిక్కడపల్లిలో ఆంధ్రి విద్యాలయానికై భూమి విరాళం

శ్రీ కల్వ సూర్యనారాయణ ఔదార్యం; భవన నిర్మాణానికై విరాళాలకు ప్రధానోపాధ్యాయుని విజ్ఞప్తి

హైదరాబాద్, ఏప్రిల్ 22

ఆంధ్రి విద్యాలయ గ్రూపు పాఠశాల ఉపాధ్యాయ సంఘ వార్షికోత్సవం నిన్న చిక్కడపల్లిలోని ఆంధ్ర విద్యాలయ మిడిల్ కం-హైస్కూలులో ఇరిగేషన్ మంత్రి శ్రీ జె. వి. నరసింగరావుచే జరుపబడింది. ఆంధ్ర విద్యాలయ వ్యవస్థాపక కార్యదర్శిగాకూడా వ్యవహరిస్తున్న మంత్రి శ్రీ జె. వి. ని కర్నూలుమండలోని ఆంధ్రవిద్యాలయ హైస్కూలు హెడ్మాస్టరు శ్రీ సి. బి. వి. అప్పారావు పరిచయం చేశారు. ప్రస్తుతం హనుమాన్ పేట్లోగల ప్రయిమరీ పాఠశాల మెయిన్ పాఠశాలతో కలిపివేయబడగలదని ఆయన ఆశించారు. ఉపాధ్యాయ సంఘం కార్యదర్శి శ్రీ వెంకటరెడ్డి నివేదిక సమర్పిస్తూ ఎల్.సి.సి, సహకార ఉద్యమం, గ్రంథాలయోద్యమం అభివృద్ధి కాంచిన వివరాలను తెలియ జేశారు. మూడేళ్ళ సర్వీసుగల టీచర్లను పర్మెనెంటు చేయాలనీ రు. 200లోపు జీతంపొందుతున్న టీచర్లకు రు. 6 అదనపు అలవెన్సు ఇప్పించాలనీ నివేదికలో అభ్యర్థించ బడింది.

ఆంధ్ర విద్యాలయ సంస్థఅభివృద్ధికై ఎల్లరూ ఉదారంగా విరాళాలివ్వ వలసిందని మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు తన ప్రసంగంలో విజ్ఞప్తి చేశారు ఈ వ్యవస్థ అభివృద్ధికోసం యావచ్ఛక్తి వినియోగించి కృషిచేసి స్వర్గస్థులైన కోదండరామారావు,సురవరంప్రతాపరెడ్డిగార్లను విస్మరించరాదని ఆయన పాచ్చరిస్తూ కోదండరామారావు స్మారకార్థం ఒకహాలు నిర్మాణం చేపట్టడం మంచిదని సూచించారు. టీచర్లు కొంత త్యాగబుద్ధి చూపాలిన అవశ్యకత నాయన వక్కాణించారు.

శ్రీ పి.సుందరంకూడాప్రసంగించారు.

చిక్కడపల్లిలోని ఆంధ్రవిద్యాలయ పాఠశాల తృతీయ వార్షికోత్సవం కూడా నిన్న సాయంత్రమే శ్రీ కల్వ సూర్యనారాయణ అధ్యక్షతనజరిగింది. పాఠశాల హెడ్మాస్టర్ శ్రీ టి. రాజమల్లారెడ్డి నివేదికచదివారు. మూడేళ్ల క్రితం 8 మంది పిల్లలతో ప్రారంభింపబడిన యీ పాఠశాల ప్రస్తుతం 520 మంది పిల్లలు 18మంది టీచర్లుకలదిగా అభివృద్ధిచెందిందనిపేర్కొంటూఆయన శ్రీ కల్వసూర్యనారాయణ చిక్కడపల్లిలోనే పాఠశాలకోసం ఒక ఎకరం భూమి విరాళంగా ఇచ్చినట్లు హర్షధ్వనులమధ్య ప్రకటించారు. ఆ స్థలంలో పాఠశాల భవన నిర్మాణానికై ఆయన ఎల్లరి సహాయ సహకారాలను విరాళాలనుకోరారు. పాఠశాల కార్యక్రమాలను లలిత కళాసమితి, జూనియర్ రెడ్‌క్రాస్‌గ్రూపు వివరాలను శ్రీ రాజమల్లారెడ్డి తమ నివేదికలో పేర్కొన్నారు.

శ్రీ కల్వసూర్యనారాయణ క్రమశిక్షణావశ్యకతను ప్రస్తావించి టీచర్ల సక్రమమార్గదర్శకత్వంలోవిద్యార్థులు సరైనపౌరులుగా అభివృద్ధి చెందగలరని ఆశించారు. ఆయన వందమంది విద్యార్థులకు బహుమతులు పంచారు కూడా. సాంస్కృతిక ప్రదర్శనలతో ఉత్సవం ముగిసింది.

.....

### రాయబారి నంబియారుకు వీడ్కోలు

హాంబర్గు, ఏప్రిల్ 22

ప్రాంతీయ ఆర్థికవర్గాలు ఏర్పడడం ప్రపంచ వాణిజ్యానికి అంతర్జాతీయ సుస్థిరతకు ప్రమాదకరమని ఫెడరలు జర్మన్ రిపబ్లిక్‌లోని భారతీయరాయబారి పదవినుంచి రిటైరు కాబోతున్న శ్రీ ఎ. సి. ఎన్. నంబియార్ హాంబర్గు తూర్పుఆసియా సొసైటీవారు ఆయన గౌరవార్థం ఏర్పాటుచేసిన వీడ్కోలు విందులో ప్రసంగిస్తూ హెచ్చరిక చేశారు.

## రాజ్యసభ కొత్త సభ్యుల ప్రమాణ స్వీకారం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22

నేడు రాజ్యసభ సమావేశమైనప్పుడు కొత్తగా ఎన్నికైన 78 గురు సభ్యులలో 70 మంది ప్రమాణ స్వీకారం చేశారు. కొందరు సభ్యులు తమ ప్రాంతీయభాషలలో ప్రమాణ స్వీకారం చేశారు. శ్రీ బుధ్‌సింగ్ పంజాబీ భాషలో ప్రమాణ స్వీకారం చేశారు.

ఈసభానాయకుడైన హోంమంత్రి పండిట్ పంత్ ముందుగా ప్రమాణ స్వీకారం చేశారు.

## వ్యభిచారస్త్రీల రక్షణకు గృహాలు

### ప్రతిరాష్ట్రంలోనూ నెలకొల్పి వృత్తివిద్యగరపనిర్ణయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22

వచ్చే మే 1 నుండి దేశమంతటా వ్యభిచార నిరోధచట్టం అమలుకు వస్తున్నందున ప్రతి రాష్ట్రంలోనూ పడుపు వృత్తిగల స్త్రీలకు రక్షణగృహాల్ని ఏర్పాటుచేసి వారికి వృత్తి విద్యను గరపడానికి అన్ని రాష్ట్రాలలోనూ ఏర్పాట్లు జరగవలసిఉన్నవి.

ఈరక్షణ గృహాల నిర్వహణాభారం సాధ్యమైనంత వరకూ స్త్రీలకే అప్పగించబడుతుంది. అవసరమైనట్లైనెన్నును పొందిన తరువాత ఒక వ్యక్తికాని, కొందరు వ్యక్తులు కలసిగాని రక్షణ గృహాన్ని నెలకొల్పవచ్చు ప్రతి రక్షణ గృహంలో మామూలు విద్యతోబాటు వృత్తివిద్య కూడా గరపబడుతుంది.

.....

## ఇండియా - ఎథియోపియాల మధ్య వాణిజ్య ఒడంబడిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22

ఇండియా ప్రభుత్వం ఎథియోపియా ప్రభుత్వాల మధ్య ఈ వేళ యిక్కడ మొదటిసారిగా వాణిజ్య ఒడంబడిక కుదిరింది. ఒడంబడికపై ఇండియా ప్రభుత్వం తరఫున వాణిజ్య పారిశ్రామిక మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ కె. బి. లాల్ ఎథియోపియా ప్రభుత్వం తరఫున, ఇండియాలోని ఎథియోపియా రాయబారి శ్రీ హెచ్. ఎస్. ఇమ్రూ సంతకాలు చేశారు.

కస్టమ్సు సుంకాల విషయంలోను ఎగుమతి దిగుమతి సుంకాల విషయంలోను కస్టమ్సు నిబంధనల విషయంలోను అన్యోన్యం ప్రత్యేకాదరం ప్రదర్శించుకోవడానికి ఈ ఒడంబడిక క్రింద ఉభయ ప్రభుత్వాలు అంగీకరించాయి.

## పండిత రామాబాయి శతతమ జయంతి

హైదరాబాద్, ఏప్రిల్ 22

స్త్రీల విద్యా, సాంఘిక పురోభివృద్ధి సమితి యాజమాన్యంలో పండిట్ రామాబాయి శతతమ జయంతి సందర్భంగా ఏప్రిల్ 29వ తేదీ సాయింత్రం 5-30 గంటలకు ఆంధ్ర యువతీ మండలి హాలులో స్త్రీల బహిరంగసభ జరుగుతుంది. శ్రీమతి సంగం లక్ష్మీబాయి (ఎం.పి.), శ్రీమతి ఎల్లా ప్రగడ సీతాకుమారి, ఎం. ఎల్. ఏ ప్రభృతులు ప్రసంగిస్తారు.

...—

### హైదరాబాద్ జిల్లా మేజిస్ట్రేటుగా

నియమించబడిన శ్రీటి. కృష్ణమ్మ కర్నూలుకు బదిలీఅయిన శ్రీ రామయ్య చౌదరినుండి ఛార్జీని తీసుకొన్నారు.

## రిటైంచి అయిన హైదరాబాద్ ఉద్యోగులవయోనిబంధన మినహాయింపు అవకాశం

### మరో ఏడాదిపాటు పొడిగింపు

హైదరాబాద్, ఏప్రిల్ 22

మునుపటి హైదరాబాద్ ప్రభుత్వం నుండి రిటైరైంచి అయిన ఉద్యోగులు తిరిగి ప్రభుత్వోద్యోగాలకు దరఖాస్తులు పెట్టుకొనేట్లయితే వర్తించే వయస్సు నిబంధన మినహాయింపును ఆంధ్రి ప్రదేశ్ ప్రభుత్వం మరో ఏడాదిపాటు అమల్లో ఉండేట్లు పొడిగించింది.

ఈ మినహాయింపు ప్రకారం మాజీ హైదరాబాద్ ప్రభుత్వోద్యోగులు తిరిగి ప్రభుత్వోద్యోగానికి దరఖాస్తు పెట్టుకొనేప్పుడు తమ అసలు వయస్సులోనుండి వెనుకటి సర్వీసును తీసివేసి లెక్కకట్టవచ్చు. అప్పటికీ ప్రభుత్వోద్యోగార్హతకు చెందిన వయః పరిమితి కన్న మించిన వయస్సు ఉంటే మరో ఐదు సంవత్సరాలను కూడా తగ్గించి లెక్కించవచ్చు.

ఈ మినహాయింపు మరో ఏడాదిపాటు పొడిగించబడింది.

(యు. పి. ఐ.)

### తిరిగిపార్లమెంటరీ కార్యదర్శిగా శ్రీ సి. రాజగోపాలన్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22

రాజ్యసభ సభ్యుడు శ్రీ సి. రాజగోపాలన్‌ను సమాచార ప్రసార శాఖ మంత్రికి అనుబంధింపబడిన పార్లమెంటరీ కార్యదర్శిగా తిరిగి ప్రధాని నెహ్రూ నియమించారు. శ్రీ రాజగోపాలన్ రాజ్యసభ సభ్యత్వపు గడువు యీ మధ్య ముగియడంతో పార్లమెంటరీ కార్యదర్శి పదవికూడా పోయింది. తిరిగి రాజగోపాలన్ ఆ రోజుల్లకాలానికి రాజ్యసభ సభ్యుడుగా ఎన్నికయ్యారు.

### ఆంధ్రప్రదేశ్ ప్రజాసోషలిస్టు పార్టీ వార్షిక మహాసభకు

ఖమ్మంలో మే 10వ తేదీన శ్రీ అశోక మెహతా (ఎం.పి) ప్రారంభోత్సవం జరుపుతారు.

## అస్పృశ్యతా నివారణకు కొత్త సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22

దేశంలో అంటరానితనాన్ని నిర్మూలించేందుకు ఒక కొత్త సూచనను తాను లోకసభలో ప్రవేశపెడుతున్న ఒక తీర్మానంలో పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎం. హయ్యక్కన్ను ప్రతిపాదించారు.

ఆయన ప్రతిపాదన ప్రకారం హరిజనులనుండి పెళ్ళిచేసుకొనే వారందరికి షెడ్యూల్డు కులాల వారి రియాయతీలు వర్తించేట్లు రాజ్యాంగం సవరించబడాలి.

## దొంగలకాల్పులకు ఇద్దరు సోదరులమృతి

### తాండూరు తాలూకా కోకట్ గ్రామంలో దుర్ఘటన

హైదరాబాద్, ఏప్రిల్ 22

తాండూరు తాలూకా కోకట్ గ్రామంలో ఏప్రిల్ 18వ తేదీ రాత్రి 25 గురు బందిపోటు దొంగలు సాయుధులై దాడిచేసిన సందర్భంగా తమను తరుముకొస్తున్న 300 మంది గ్రామస్థులపై వారు కాల్పులు జరపగా ఇద్దరు చనిపోయారు, మరోముగ్గురు గాయపడినారు.

దొంగలు గ్రామంలో ప్రవేశించి శ్రీపాట హనుమంతరెడ్డి యింటిలో పడిరు. 20,000 విలువయిన వస్తువుల్ని అపహరించారు. ఆ యింటివారి కేకలకు సుమారు 300 మంది గ్రామస్తులు వచ్చారు. సాయుధులైన దొంగలు వారితో పోరాడారు కాల్పులు జరిపారు. చనిపోయినవారు ఇద్దరూ సోదరులు. కాల్పులతో దొంగలు తప్పించుకొని పరారీఅయినారు.

ఈ సమాచారం చేరిన వెంటనే పోలీసులువెళ్ళి దర్యాప్తు ప్రారంభించారు. గాయపడిన వారిని ఆసుపత్రిలో చేర్చారు.

ఈ గ్రామంలో యిట్టిసంఘటన జరగడం యిదే ప్రథమం.

చనిపోయిన సోదరులు ఒక విధవ రాలికిగల మొత్తం సంతానం

ఇంతవరకూ దొంగలు పట్టుబడలేదు.

—...

## సంచార తెగలంటే ప్రధానికిగల ఇష్టం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22

మురికికూపాల్లో నివసిస్తుండే "నాగరక ప్రజల"కన్న తనకు "సంచార తెగలు" అంటేనే ఎక్కువ ఇష్టమని నేడు లోకసభలో ప్రధాని నెహ్రూ అన్నారు.

హిమాలయా ప్రాంతంలోని సంచార తెగల అభివృద్ధికోసం ఏమికృషి జరుగుతున్నదని వేయబడిన ప్రశ్నకాయన జవాబిస్తూ అక్కడివారు సంచార తెగవారుకారనీ అయినా తాను సంచార తెగలంటేనే ఇష్టపడుతానని అన్నారు.

## ఢిల్లీ ఆంధ్ర విద్యా సమితి

### అధ్యక్

## హిందీ నేర్చుకోవాలన్న అపేక్ష

సోవియట్ దేశంలో నానాటికి పెరుగుచున్నది

మాస్కో, ఏప్రిల్ 21

దయచేసి హిందీపదజాల పుస్తకం ఒకటి నాకు పంపండి. దానిద్వారా ఒక మహాప్రజ యొక్క భాషను నేర్చుకొనగలుగుతాను, అంటూ హిందీ భాషను నేర్చే ఒక స్థానిక ఉన్నత పాఠశాలకు ఒక ఉత్తరం చేరింది. సోవియట్ దేశం యొక్క వివిధప్రాంతాల నుండి కూడా ఇలాంటి ఉత్తరాలనేకం వస్తున్నాయి.

మాస్కో, కీవ్, నోవ్గోరోడ్, సోవియట్ దేశపు సాంస్కృతిక నగరాలు, ట్రాన్స్ కాకసస్ రిపబ్లిక్‌లోని నగరాలనుండి కార్మికులు, విద్యార్థులు సైనికులు ఇలాంటి లేఖలను వ్రాస్తున్నారు.

హిందీ భాషను నేర్చుకోవాలని అభిలాష ఉన్నవారు ఈ పాఠశాలలో పోస్టల్ కోర్సు విద్యార్థులుగా చేరుతారు. ఉపాధ్యాయులుంటే సలహాల ద్వారానూ పాఠ్యగ్రంథాల ద్వారానూ వారు హిందీభాషను నేర్చుకొంటుంటారు. పోస్టల్ కోర్సుద్వారా ఒక భాషను నేర్చుకొనడం కష్టమైన పనే నయినప్పటికి, అపేక్ష పట్టుదల ఉన్నట్లయితే అది తేలికేనని ఈ పాఠశాలలో హిందీ భాషను నేర్పే ఆర్కాడీయాకుబోవ్ అన్నారు.

హిందీభాషను నేర్చుకోవాలన్న అపేక్ష నానాటికి పెంపొందుతూ ఉండడంచేత ప్రాథమిక పాఠశాలల కవసరమయిన హిందీ ప్రథమ పాఠ్యగ్రంథం త్వరలో ప్రకటింపబడబోతున్నది. ప్రాచ్యవిద్యాధ్యయన విద్యాసంస్థకు చెందిన కొందరు పండితులు కలిసి ఈ ప్రథమ పాఠ్యగ్రంథాన్ని సిద్ధం చేశారు. భారతీ విద్యాధ్యయన వేత్తలు హిందీ ద్వితీయ పాఠ్యగ్రంథాన్ని కూడా తయారు చేస్తున్నారు.

రు. 6/- లకు రేడియో పొందండి.

మధురమైన పాటలు, సమాచారములు విద్యుచ్ఛక్తి లేకుండా వినండి. మీ వ్యాపారము అభివృద్ధి కొరకు ఈ విధానము ఆరంభమైనది. వెంటనే వ్రాయండి. స్టాకు బహుకొద్ది.

American Trading Agency
(G. P. H) Bahadurgarh
Near Delhi.

10వ సంయుక్త వారము

ఏ.వి.ఎం వారి భూకైలాస్ (తెలుగు)
దర్శకత్వం కె. శంకర్
AVM ప్రొడక్షన్స్

ఎన్. టి. రామారావు- నాగేశ్వరరావు- జమున-
కమల్
హైదరాబాద్
అలంకార్
సికింద్రాబాద్.
లక్ష్మి
వరంగల్.
కర్నాటక్ విడుదల
(Trupix)

పెళ్లిళ్లకు
ప్రత్యేక స్టాకు
బెనారస్, బెంగుళూరు, కంచి
చీరెలు.

PHONE No. 4007
కొత్త రకముల వస్త్రముల కొరకు
నీలకంఠం నర్సింలు
సుల్తాన్‌బజార్, హైదరాబాద్.ఆ.ప్ర.
N. NARSIMLU CLOTH MERCHANT
SULTAN BAZAR, HYDERABAD, A.P
V. KESHAV

ఎక్కువలకు ఇష్టమైనది ఆరోగ్యవంతుగా చేయునది
జీపలా బాలామృత్ మరియు
జీపలా గ్రాయిపిహాటర్

విళంబి సం॥ వైశాఖ శు॥ చవితి
వ. 2-45 తెల్లవారి. ఉ. 7-49
వ. వ. 1-42 రాత్రి, 2-54 వరకు.
(శాలివాహన శకము : 3-2-1880)
1958 ఏప్రిల్ 22 బుధవారము.

### ఆచరణ కష్టం

"అన్నిశబ్దములను ఉచ్చరించుట తేలికయేగాని ఆచరించుట కష్టము. "తపస్సు" అటువంటి శబ్దము. హింసా క్రాంతియందే లేక యుద్ధమునందు శౌర్యం, ధైర్యం చూపించుటకు అవకాశముండును. కాని అహింసా క్రాంతియందు అంతకంటె అనేకరెట్లు అధికముగా శౌర్యము, ధైర్యము ప్రదర్శింపవలసి యున్నది."

—వినోబా.

# గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1958 ఏప్రిల్ 28

బుధవారము

## గోదావరి ప్రాజక్టు

లోకసభలో ఆర్థిక బిల్లుమీద మాట్లాడుచు ఆంధ్రప్రదేశ్‌లో కరీంనగరము జిల్లానుండి యెన్నుకొనబడిన సభ్యుడు శ్రీ శ్రీరంగరావు గోదావరి ప్రాజెక్టును ద్వితీయ ప్రణాళికలో చేర్చవలసిన ఆవశ్యకతను ఉద్ఘాటించినారు ఇది చాల సముచితమైన ఉద్ఘాటన. తెలంగాణ ప్రజల ఆర్థికాభివృద్ధి పూర్తిగా యీ గోదావరిప్రాజక్టుమీద ఆధారపడియున్నదని చెప్పినచో అతిశయోక్తి కాజాలదు. తెలంగాణ ప్రాంత ఆర్థికవ్యవస్థకు యీ ప్రాజక్టు ప్రాణాధారమైనది. కావున యీ ప్రాజక్టు పని సాధ్యమైనంత త్వరగా ప్రారంభము కావలసియున్నది. నాగార్జునసాగర ప్రాజక్టుపెద్దదే కాని యీ ప్రాజక్టువలన నల్లగొండజిల్లాలోని కొన్ని ప్రాంతాలకు మరియు ఖమ్మం జిల్లాలోని కొన్ని ప్రాంతాలకు తప్ప ఇతర తెలంగాణజిల్లాలకు ఉపయోగము లేదు. గోదావరిని రెండు భాగములుగా విభజింపవచ్చును. ఇందులో మొదటి భాగము పోచంపాడువరకు అనగా అయిదువందల మైళ్ళ పొడుగుగల భాగమును ఆక్రమించియున్నది; దీనినే పోచంపాడు ప్రాజక్టు అని పిలుచుట కూడ కలదు. ఈ ప్రాజక్టు తెలంగాణమునకు కల్పవృక్షమువంటిది.

గోదావరి జన్మస్థలమునుండి పోచంపాడువరకుగల నీరును తత్క్షణమే ఉపయోగించుకొనవలసిన ఆవశ్యకత కలదు. ఈ భాగమునందలి నీటి ప్రాజక్టుని నిర్మాణమునకు ఖర్చుగూడ తక్కువకాగలదని ఇంజనీయర్ల అభిప్రాయమైయున్నది. ఈ ప్రాజక్టుకు కావలసిన డ్యాం నిర్మాణముకూడ కష్టసాధ్యమైనది కాదని సాంకేతిక నిపుణులు అభిప్రాయపడుచున్నారు. ఈ ప్రాజక్టువలన తెలంగాణములోని అయిదు జిల్లాలకు అనగా కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నల్లగొండజిల్లాలలోని చాల భాగానికి, నిజామాబాదు జిల్లాలోని కొంతభాగానికి నీటి పారుదల సౌకర్యము లభించగలదు. ఈ ప్రాజక్టువలన మొత్తము ఇరువదిలక్షలఎకరాల భూమికి నీటి పారుదల సౌకర్యము లభించగలదని తెలియుచున్నది. అందుచేత తెలంగాణ ప్రజల అభివృద్ధికి, తెలంగాణ ప్రాంత సౌభాగ్యమునకు యీ ప్రాజక్టు అత్యంత అవసరమని నిస్సందేహముగా చెప్పవచ్చును. కావున వెనుకబడిన తెలంగాణ ప్రజలు అభివృద్ధి పొందవలెనని నచో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము యీ విషయమై తగిన శ్రద్ధ వహించి, యీ ప్రాజక్టును సత్వరముగా ప్రారంభించుటకు కావలసిన చర్యలను తీసికొనగలదని ఆశించుచున్నాము. ఆంధ్రప్రదేశ్ నీటి పారుదల మంత్రి శ్రీ జె. వి. నరసింగరావుగారు స్వయముగా కరీంనగరము జిల్లా వాస్తవ్యులు మరియు వ్యవసాయవృత్తిగల కుటుంబానికి చెందినవారు. అందుచేత వారికి యీ ప్రాజక్టు ఆవశ్యకత, ఉపయోగము బాగుగా తెలిసియేయున్నవి. కావున యీ విషయమై ప్రత్యేక శ్రద్ధ వహించవలసిన బాధ్యత శ్రీ నరసింగరావుగారిమీద కలదని మనవిజేయుచున్నాము.

ఈ ప్రాజెక్టును అంచెలవారీగా నిర్మించు అవకాశాలు కలవని సాంకేతికనిపుణులు నిర్ణయించినారు. కావున మొత్తము ప్రాజెక్టుకు కావలసిన ఖర్చును గూర్చి భయపడవలసిన అవసరములేదు. ఈ ప్రాజక్టు మొదటి దశను తత్క్షణమే ప్రారంభించవచ్చును. ఈ మొదటి దశ నిర్మాణమువలన కరీంనగరముజిల్లా ప్రజలకు ఉపయోగము కలుగగలదు. మన దేశములోని పెద్ద ప్రాజక్టులుఅన్నియును ప్రారంభమైనవి. వానిలో ప్రారంభము కాక మిగిలినది పోచంపాడు మాత్రమే. గోదావరి ప్రాజక్టులలో పోచంపాడు సర్వశ్రేష్ఠమైనది. అందుచేత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము యీ విషయమై ప్రత్యేక శ్రద్ధవహించి, దీనిని రెండవ పంచవర్ష ప్రణాళికలో చేర్చుటకు విజయవంతముగా కృషి చేయగలదని ఆశించుచున్నాము.

## అమెరికా చర్యలు అణుయుద్ధానికి దారితీయవచ్చు

### భద్రతామండలి చర్చలో సోవియట్ ప్రతినిధి హెచ్చరిక: ఓటింగ్ లేకుండాసమావేశం వాయిదా

ఐక్యరాజ్యసమితి, ఏప్రిల్ 22

అమెరికా విమానాలు హైడ్రోజన్ బాంబులతో బాటు రష్యావైపు ఎగురుతున్నవనే సోవియట్‌రష్యా ఫిర్యాదుపై ఓటింగ్ తీసుకొనకుండానే ఐక్యరాజ్యసమితి భద్రతామండలి గత రాత్రి వాయిదాపడింది. సోవియట్ ప్రతినిధి సోబోలేవ్ రష్యాఫిర్యాదుపై ప్రసంగిస్తూ అమెరికా చర్యల వలన ప్రపంచానికి తీరని ప్రమాదము సంభవించగలదని హెచ్చరించారు.

అమెరికా దురాక్రమణ వైఖరి ద్వారా ఐక్యరాజ్యసమితినియమాలనే ఉల్లంఘిస్తున్నదని సోవియట్ ప్రతినిధి పేర్కొన్నారు. జనరల్ అసెంబ్లీ గత సమావేశంలో రాజకీయ ఉద్రిక్తతను తగ్గించడానికితగుచర్యల్నిగైకొనాలని సూచించింది.

అమెరికా విమానాలు హైడ్రోజన్ బాంబులతో పాటు ఎగరడం వివిధ రాజ్యాలమధ్య ఉద్రిక్తతను హెచ్చించడానికే దోహదం చేయునని రష్యా భద్రతామండలి సమావేశంలో ప్రతిపాదించిన తీర్మానంలో పేర్కొన్నది. అవి కొనసాగితే శాంతికి ప్రమాదము ఏర్పడి అణు యుద్ధానికి దారితీయవచ్చును.

అమెరికా శాశ్వతప్రతినిధి హెన్రీ కాబట్ లాడ్జ్ సోవియట్ ఆరోపణలను ఖండిస్తూ శాంతికి భంగం కలిగే ఏ పనినీ అమెరికా చేయలేదన్నారు. అమెరికా విమానదళం దురాక్రమణ నుండి అమెరికాను రక్షించడానికే ఉద్దేశించబడిందన్నారు.

ఆత్మరక్షణమినహా అమెరికాదురాక్రమణకు దిగే ప్రశ్నే లేదన్నారు. ఈ విషయమై సోవియటు ప్రభుత్వం భద్రతామండలికి నివేదించడం విచారకరమన్నారు.

తీర్మానం ఉపసంహరణ

అణు, హైడ్రోజన్ బాంబులున్న విమానాల్ని యితర రాజ్యాలపైపు పంపవలదని అమెరికాను హెచ్చరిస్తూ ఆ చర్య శాంతి భద్రతలకు భంగకరమని పేర్కొనే రష్యా తీర్మానంపై భద్రతాసమితిలో చర్చ జరిగిన తరువాత ఉపసంహరించుకోడానికి రష్యా అంగీకరించినది.

## బస్ బోల్తాపడి ఒకస్త్రీ మరణం

నెల్లూరులో సంఘటన: మరో ఐదుగురికి గాయాలు

నెల్లూరు, ఏప్రిల్ 22

నెల్లూరు పట్టణంలో ఒక ప్యాసింజరు బస్ బోల్తాపడగా నేటి ఉదయం ఒక స్త్రీ మరణించడం, మరో ఐదుగురు గాయపడటం జరిగింది. ఆ బస్ సన్నని గట్టుమీదుగా వెడుతుండగా ఈ ప్రమాదం జరిగింది. (యు.పి.ఐ)

## త్వరలో ఆగ్నేయాసియాదేశాల సమావేశం

మలయా ఏర్పాటు చేస్తుందట

కౌలాలుంపూర్, ఏప్రిల్ 22

ఆగ్నేయాసియా దేశాలసమావేశం జరిపి ఆప్రాంతంలో విదేశీపెట్టుబడినిఆకర్షించడానికి అంతర్జాతీయ చార్టర్‌ను రూపొందించడానికి మలయా సంకల్పిస్తున్నది.

ఆర్థికాభివృద్ధికి 14 అంశాలుగల ఈ చార్టర్ చాల వరకూ పూర్తయింది. అది ఆమోదించబడిన తరువాత ఐక్యరాజ్య సమితికే రిజిష్టర్ చేయబడుతుంది.

ప్రధాని టెంకు అబ్దుల్ రహమాన్ ప్రతినిధి విలేఖరులతో ముచ్చటిస్తూ సమావేశానికి ఏర్పాట్లన్నీ పూర్తి అయినందున అది త్వరలోనే జరుగుతుందన్నారు.

ఇండోనేషియా, థాయిలాండ్, సిలోన్, దక్షిణ వియత్నాం, ఫిలిప్పైన్స్, కంబోడియా, లావోస్ దేశాలు యిందు పాల్గొనగలవనీ అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియా, న్యూజీలాండ్‌లు పరిశీలకుల్ని పంపిస్తాయనీ భావించబడుతున్నది.

## శ్రీల అభివృద్ధి జరగనిదే దేశం పురోగమించలేదు

శ్రీమతిపంజాబ్‌రావు దేశ్‌ముఖ్ ఉద్ఘాటన

హైదరాబాద్, ఏప్రిల్ 22

అఖిలభారత వెనుకబడిన తరగతుల మహాసభ సందర్భంగా ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో జరిగిన మహిళా మహాసభకు నిన్న శ్రీమతి పంజాబ్‌రావు దేశ్‌ముఖ్ ప్రారంభోత్సవం చేస్తూ భయాన్ని విడనాడి దేశ నిర్మాణానికై జరుగుచున్న కృషిలో పాల్గొనవలసిందని స్త్రీలకు విజ్ఞప్తి చేశారు. స్త్రీలలో అధిక సంఖ్యాకులు వెనుకబడినవారనీ, దారిద్ర్యంతో బాధపడుచున్నారనీ, వారి స్థాయిని పెంపొందించడానికి కృషిజరగాలనీ అన్నారు. వారు సాంఘిక సేవలో పాల్గొనాలి. వెనుకబడిన తరగతులు, స్త్రీల పరిస్థితులు మెరుగుపర్చనిదే దేశం పురోగమించదు.

సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీమతి సంగంలక్ష్మీబాయి, (ఎం.పి.) స్త్రీల నెదుర్కొంటున్న సమస్యల్ని ప్రస్తావించి వీటిని పరిష్కరించనిదే దేశం పురోగమించదన్నారు. స్త్రీలకు మరింత సహాయం చేయాలని ఆమె ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

అంతకుముందు శ్రీమతి చిన్నమ్మ సభికుల్ని ఆహ్వానించారు.

## ఉత్తర, దక్షిణదేశాల విభేదాలు

శ్రీ ఢేబర్ తీవ్ర నిరసన

విల్లుపురం, ఏప్రిల్ 22

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యు. ఎన్. ఢేబర్ నేడిక్కడ మాట్లాడుతూ ఉత్తర, దక్షిణ దేశాలను గురించి మాట్లాడుతూ విభేదాలను సృష్టిస్తున్న వారి చర్యల్ని నిరసించారు. ద్రావిడ మున్నేత్ర కజగం విధానాన్ని విమర్శిస్తూ దాని నాయకుడు కాంగ్రెసు కృషిని అవగాహనచేసుకొని అందులో ప్రవేశించగల రోజు రాగలదన్నారు.

ఐక్యత, సేవల ద్వారా కాంగ్రెసు సంస్థను బలపరచవలసిందిగా ఆయన మండలి కాంగ్రెసు సమావేశంలో ఉద్బోధించారు. స్థానిక కాంగ్రెసు నాయకునిపై ఆరోపణలు చేయడంతో సరిపెట్టుకొనక దేశాభ్యున్నతికి కృషి చేయవలసిందిగా ఆయన కార్యకర్తలకు ఉద్బోధించారు.

## విమానప్రమాదంలో 48 గురి దుర్మరణం

లాస్ వేగాస్ (నెవడా), ఏప్రిల్ 22

నిన్న యిక్కడొక యునైటెడ్ ఎయిర్ లైన్స్ డి. సి. 7 విమానం ఒక జెట్ బాంబర్‌తో ఢీకొనగా 49 గురు చనిపోయారు.

ఎయిర్ లైన్స్ విమానంలో 41 గురు ప్రయాణీకులు, ఐదుగురుసిబ్బందీ ఉన్నారు. జెట్ బాంబర్‌లో ఇద్దరున్నారు. మొత్తం రెండు విమానాలలో ఎవరూ మిగలలేదు.

## శ్రీ గోపాలరెడ్డికి రెవిన్యూ, ఖర్చుల శాఖ

త్వరలో యివ్వబడుతుందట

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22

శ్రీ బెజవాడ గోపాలరెడ్డి యిక ముందు రెవిన్యూ మరియు ఖర్చుల మంత్రిగా వ్యవహరిస్తారని తెలుస్తున్నది. ముందుగా ఆయన ఆర్థికవ్యవహారాలమంత్రిగా ఉంటారని ప్రకటించబడింది. కాని ఆర్థిక వ్యవహారాలంటే చాల పెద్దసమస్యలు యిమిడిఉంటాయి గనుకనూ మొత్తం మంత్రివర్గమే ఆ విషయమై నిర్ణయాలను గైకొనవలసి ఉన్నందునూ ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీదేశాయ్ సలహాపై శ్రీగోపాలరెడ్డిని రెవిన్యూ, ఖర్చుపద్దులమంత్రిగా చేసి ఆయనకు ఆ శాఖలపై ఆధ్వర్యం లభింపజేస్తున్నట్లు తెలుస్తున్నది.

అయినా శ్రీగోపాలరెడ్డి మంత్రివర్గం ఆర్థికసంఘ సభ్యులుగా ఉంటూ అభివృద్ధి, ఆర్థిక వ్యవహారాల శాఖతో సన్నిహితసంబంధాల్ని కలిగిఉంటారు.

ఢిల్లీలోని ఆంధ్రసమితి నిన్నసాయంత్రము శ్రీగోపాలరెడ్డి, ఉప మంత్రి శ్రీ అవ్వాద్ మొహియుద్దీన్, హార్లమెంటరీ కార్యదర్శి శ్రీ బి ఎస్. మూర్తుల గౌరవార్థం ఒకసమావేశాన్ని ఏర్పాటు చేసింది. మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. వి. రాజమన్నార్ అధ్యక్షత వహించారు.

## సోషలిస్టు వర్గాల ఏకీకరణ

ఆంధ్ర పార్టీ తీర్మానానికి త్రిలోకీసింగ్ హర్షం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22

పి. ఎస్. పి. సోషలిస్టు పార్టీలు విలీనం కావాలని బొంబాయిలో జరిగిన ఆంధ్రప్రదేశ్ సోషలిస్టు పార్టీ మహాసభ ఆమోదించిన తీర్మానాన్ని ఆహ్వానిస్తూ సోషలిస్టువర్గాల ఐక్యతకు ఆతీర్మానం దోహదం చేయగలదని ప్రజాసోషలిస్టుపార్టీప్రధానకార్యదర్శి శ్రీ త్రిలోకీ సింగ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## బన్సీలాల్ పేటనుండి ఉప ఎన్నిక

సికింద్రాబాద్ మునిసిపల్ కమీషనర్ ప్రకటన

సికింద్రాబాద్, ఏప్రిల్ 22

సికింద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ యిలా వ్రాస్తున్నారు: "శ్రీ జి. జగన్నాథం రాజీనామా వలన ఏర్పడిన కాళీకి బన్సీలాల్‌పేట నియోజకవర్గంనుండి కార్పొరేషన్‌కు ఉప ఎన్నిక జరగాలని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఉత్తర్వు చేశారు.

నామినేషన్లు దాఖలు చేయడానికి ఆఖరుతేదీ ఏప్రిల్ 26, నామినేషన్ల పరిశీలన 28 ఉపసంహరణ గడువు మే 1, (అసీల్సు ఉన్నవారికి గడువు మే 13) అవసరమైతే పోలింగ్ మే 26 న జరుగుతుంది.

ఈ ఉపఎన్నిక నిర్వహణకు మునిసిపల్ కమీషనర్ శ్రీ ఎస్. ఎం. మూర్తు జాను రిటర్నింగ్ ఆఫీసర్‌గా, శ్రీ టి. రాజగోపాలాచారిని అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్‌గా నియమించారు. ఈ ఎన్నిక సందర్భంగా రిటర్నింగ్ ఆఫీసర్ కార్యాలయం సికింద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో నెలకొల్పబడింది.

పోలింగ్ అవసరమైతే మే 26 వ తేదీ ఉదయం 8 నుండి సాయింత్రం 4 వరకూ జరుగుతుంది.

## హైదరాబాదులో రాష్ట్రపతి మకాం

జూన్ మూడోవారంనుండి నెలరోజులు

హైదరాబాద్, ఏప్రిల్ 22

రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ "రాష్ట్రపతి నిలయం" లో ఒక నెలరోజులుండే నిమిత్తం జూన్ నెల మూడోవారంలో హైదరాబాద్ వస్తున్నారు. బొలారంలోని రాష్ట్రపతి నిలయం దక్షిణ దేశంలో రాష్ట్రపతి అధికార నివాసగృహం.

## దక్షిణ రాష్ట్రాలకు సమష్టి రిజర్వుదళం

ఏర్పాటుకు ఉపసంఘ సిఫార్సు

హైదరాబాద్, ఏప్రిల్ 22

సభ్య రాష్ట్రాలలో ఏదైనా విపత్తు సంభవిస్తే ఆదుకోడానికిగాను సమష్టి ప్రత్యేక రిజర్వు పోలీసు దళాన్ని ఏర్పాటు చేయాలని దక్షిణ జోనల్ కౌన్సిలు ఉపసంఘం సిఫార్సు చేసింది.

ఈ జోన్‌లో ఆంధ్రప్రదేశ్, మద్రాసు, మైసూరు, కేరళరాష్ట్రాలున్నవి.

అవసరంగల రాష్ట్రం అభ్యర్థించే వరకూ రిజర్వు దళం మాతృరాష్ట్రంలోనే ఉంటుంది. ఈ ఉపసంఘ నివేదికను దక్షిణ జోనల్ కమిటీ వచ్చే సమావేశం చర్చిస్తుంది.

# పాకిస్థాన్‌లో భారత వ్యతిరేక ప్రదర్శనలు

### తాము నిరోధించజాలమని పాకిస్థాన్ ప్రభుత్వ జవాబు: మరో మార్గంలేదని శ్రీ నెహ్రూ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22

భారతదేశ నిరసనకు జవాబిస్తూ గత అక్టోబరులో ఢాక్కాలోని భారత డిప్యూటీ హైకమీషనర్ కార్యాలయము ముందు తీయబడిన ఖాస్కార్ ఊరేగింపు మున్నగు భారత వ్యతిరేక ప్రదర్శనల్ని తాము నిరోధించజాలమని పాకిస్థాన్ ప్రభుత్వం పేర్కొన్నదని శ్రీ డి.సి. శర్మ ప్రశ్నకు జవాబిస్తూ ప్రధాని పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ సాదత్ అలీఖాన్ అన్నారు. 1957 అక్టోబర్ 11న ఢాక్కాలో ప్రదర్శనలు జరిగినట్లు పాకిస్థాన్ ప్రభుత్వం అంగీకరించింది. కాని ఊరేగింపులు ప్రశాంతంగాజరిగినవి. కాశ్మీర్ సమస్యపై పాకిస్థాన్‌లోగల బలమయిన అభిప్రాయాలే ఈ ప్రదర్శనలకు కారణమని పాకిస్థాన్ ప్రభుత్వం పేర్కొన్నది.

ఆ ప్రదర్శనలలో ఏ నినాదాలు చేయబడినవని శ్రీ గయిఖ్వాద్ ప్రశ్నించగా ఈ సభలో పునశ్చరణ చేయజాలని అసభ్యమైననినాదాలు చేయబడినవని సాదత్ అలీఖాన్ అన్నారు.

శ్రీ నెహ్రూ: ప్రదర్శకులుముఖ్యముగా వాకు వ్యతిరేకమయిన నినాదాలు చేశారు.

ఖాస్కారనాయకుడు అలమామారికాని విడుదలచేసిన తరువాత కూడా వారి వైఖరిలో మార్పురాలేదని సప్లిమెంటరీలకు జవాబిస్తూ సాదత్ అలీఖాన్ అన్నారు.

శ్రీ నెహ్రూ మహావీర త్యాగి ప్రశ్నకు జవాబిస్తూ అలమా వివేకి అయిన మనిషి కాదన్నారు. "ఈ విషయంలో మనం పాకిస్థాన్ ప్రభుత్వానికి వ్రాయడం మినహా మరేమీ చేయలేము. ఆ ప్రదర్శనల్ని తాము నిరోధించలేమని పాక్ ప్రభుత్వం అంది. మనం ఈ జెహాద్ నినాదాల్ని నిలిపివేయడానికి మన సైన్యాన్ని పాకిస్థానుకుతీసుకొనివెళ్ళలేము" అని నెహ్రూ అన్నారు.

## కమ్యూనిస్టు పార్టీలు కలసి పనిచేయాలి

ప్రధాని కృశ్చేవ్ ఉద్బోధ

మాస్కో, ఏప్రిల్ 22

మొత్తం కమ్యూనిస్టు పార్టీలన్నీ తమ తమ విభేదాలను విస్మరించి పని చేయాలని సోవియటు కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి, ప్రధాని అయిన కృశ్చేవ్ నిన్నఇక్కడన్నారు.

పోలిష్ రాయబారి కార్యాలయములో జరిగిన విందు సందర్భంగా ప్రసంగిస్తున్న కృశ్చేవ్ ఎవరోకమ్యూనిస్టు దేశాలలో ఒకదానిని ఒకటి మోసగిస్తున్నవనీ, దోపిడి చేస్తున్నవనీ అంటే అమాటలోఅర్థంలేదని కృశ్చేవ్ అన్నారు.

మనం దగ్గరకు రావాలి. మనము కమ్యూనిజంవైపు కలసి పురోగమించాలి పురోగమించిన వారు వెనుదిరిగి చూసుకొని వెనుకబడినవారికి సహాయంచేయాలి.

## నేటి యువకులే రేపటి నిర్ణేతలు

వారు చక్కని మనస్సునూ, శరీరాన్నీ పెంపొందించుకోవాలని నెహ్రూ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22

వచ్చే జూన్‌లో కలకత్తాలో జరుగనున్న అఖిలభారత యువజనోత్సవ నిర్వాహకులకు ప్రధాని నెహ్రూ ఒక సందేశాన్ని పంపుతూ రేపటి భారతదేశం నేటి యువతీ యువకులపైనే ఆధారపడి ఉన్నదన్నారు. ఈ యువవీరులు చక్కని మనస్సునూ, శరీరాన్ని రూపొందించుకొంటే మన దేశం చక్కని ప్రతిపత్తిని పొందుతుంది. జనాభాను బట్టి ఏదేశమూ పొన్నత్యాన్ని పొందలేదు

"మనం చాల ఉద్రిక్తమైన ప్రమాదకరమైన రోజులలో నివసిస్తున్నాం. హైడ్రోజన్ బాంబుల సంఖ్య ఎక్కువగా ఉంది. యుద్ధమేవస్తే సర్వనాశనం తప్పదు. అయితే జీవిత సమస్యలపట్ల మన వైఖరి సక్రమంగా ఉండాలి, హింసాత్మక వైఖరి విచ్ఛిత్తి చారి పిస్తుంది.

శ్రీ జొన్నలగడ్డ కృష్ణమూర్తి (విద్యార్థి ఎం. ఏ ద్వితీయ, తెలుగు) వ్రాసిన "దాక్షారామక్షేత్రేశ్వర" శతకమును పెద్దల ముందర చదివి వినిపించుటకు ఆచార్యఖండవల్లిలక్ష్మీరంజనం వద్ద (విద్యానగరములో) గురువారం 24 ఏప్రిల్ 1958 సాయంత్రం 5 గంటలకుసమావేశముఏర్పాటుచేయబడినది.

## అధిష్ఠానవర్గ నిర్ణయం పట్ల లచ్చన్న ఆశ్చర్యం

హైదరాబాద్, ఏప్రిల్ 22

తనను పార్టీనుండి సస్పెండ్ చేస్తూ అధిష్ఠానవర్గం చేసిన ప్రకటన తనకు ఆశ్చర్యాన్ని కల్గించినట్లు మాజీమంత్రి శ్రీ గౌతులచ్చన్న నిన్న వెలిబుచ్చారు.

ఇటీవలి రాజ్యసభ ఎన్నికలలో తాను కాంగ్రెసేతర అభ్యర్థికి ఓటు చేయలేదనీ, తాను,తన సహచరులూ ఏ అభ్యర్థికి ఓటు చేయాలని కోటా యించబడ్డారో అతనికి 9 ఓట్లు మాత్రమే తక్కువ వచ్చినవనీ శ్రీ లచ్చన్న పేర్కొన్నారు. తన సహచరుల సంఖ్య 9 కంటె చాల ఎక్కువగా ఉంది. తాను, తన సహచరులు ఓటు చేయవలసిందిగా నిర్ణయించబడిన అభ్యర్థి ఎన్నికలలో గెలుపొందాడు.

కాంగ్రెసు అధిష్ఠానవర్గం విప్‌ను ధిక్కరించిన వారిపై చర్యను గైకొనాలంటే నిర్ణీత సంఖ్యకు మూడు ఓట్లు ఎక్కువ తెచ్చుకొన్న అభ్యర్థికి ఓటు చేసిన వారిపైనే అలా చర్య తీసుకోవలసి ఉంది. ఈ కేసులో పార్టీ విప్ అధిక్కారం స్పష్టంగా కనిపిస్తున్నది.

రాజ్యసభ ఎన్నికలలో తమ ప్రవర్తనను వివరిస్తూ వారం రోజులలో సంజాయిషీ యివ్వాలని హైకమాండు ఏప్రిల్ 14వ తేదీన వ్రాసినలేఖ తనకు ఏప్రిల్ 17వ తేదీన వచ్చినదనీ, ఈలోగా తాను సస్పెండ్ అయినట్లు వచ్చిన వార్త ఆశ్చర్యకరంగా ఉందనీ ఆయనన్నారు. తాను అధిష్ఠానవర్గానికి తన సమాధానాన్ని మొన్ననే పంపించానన్నారు. తన సమాధానాన్ని చూడకుండా తన నిర్ణయాన్ని అధిష్ఠానవర్గం ప్రకటించడంపట్ల ఆయన ఆశ్చర్యాన్ని వెలిబుచ్చారు.

కాంగ్రెసు అధిష్ఠానవర్గం రాజ్యసభ ఎన్నికల వ్యవహారంపై సరియైన నిర్ణయాన్ని గైకొనడానికిగాను అధిష్ఠానవర్గం పరిపూర్ణమైన విచారణను జరపాలని శ్రీ లచ్చన్న అన్నారు.

## తీర్థయాత్రకు వెళ్ళే బాలికల అపహరణ

వారిని చెరిచిన ఆర్గురి అరెస్టు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22

బాలికల్ని అపహరించి బలవంతంగా చరచిన నేరానికిగాను కరోల్ బాగ్ పోలీసులు ఆరుగురిని అరెస్టు చేశారు.

రాయిపూర్ (మధ్య ప్రదేశ్)కు చెందిన మంగళ (23), గాజ్రా (15) అనే సాధు బాలికలు రాయిపూర్ నుండి తీర్థయాత్రకు బద్రీనాథ్‌కు బయలు దేరారు వారు ఢిల్లీచేరగానే ఏప్రిల్ 6వ తేదీన ఒకవ్యక్తి వచ్చి ఏదోవంకపెట్టి కరోల్ బాగ్‌లోని ఒక యింటికి వారిని తీసుకొని వెళ్ళాడు. అక్కడ అతడూ, అతని సహచరులు చాలమంది ఆబాలికల్ని ఆరాతి చెరిచారు.

ఏప్రిల్ 17వ తేదీన ముద్దాయి మంగళను టాక్సీలో తీసుకొని వెడుతుండగా ఆమె తప్పించుకొని పోలీసులకు చెప్పింది. ఆపైన వారిపై కేసు పెట్టబడి ఆరుగురు అరెస్టు చేయబడినారు. గాజ్రాను తీసుకొని వెళ్ళిపోయిన ముద్రా అను నతడు ఇంకా దొరకలేదు.

## 'సర్వోదయ పాత్ర' ప్రారంభోత్సవం

ఇసామియా బజార్ పొరులచే

హైదరాబాద్, ఏప్రిల్ 22

మన్న ఇసామియా బజారులో శ్రీ భగవాన్‌దాస్ గభలేల అధ్యక్షతలో జరిగిన సమావేశంలో "సర్వోదయ పాత్ర" ప్రారంభమైనది.

ఈపథకం ప్రకారం ప్రతియింటిలో సర్వోదయ సమితికి ఒక పాత్రలో తిండిగింజలు నివ్వజేయ బడుతాయి. ఆ సమావేశంలో శ్రీ ప్రభాకర్ జి. జి. వి. చారి కొత్తపథకాన్ని వివరించారు.

## మాల్టా ప్రభుత్వ రాజీనామా

లండన్, ఏప్రిల్ 22

మాల్టాప్రధాని, అతని మంత్రివర్గం సభ్యులు రాజీనామా యిచ్చినట్లు నేడిక్కడ వెలువడిన ఒక ప్రకటనద్వారా తెలుస్తున్నది.

కార్మిక ప్రభుత్వానికి మినహా మరేప్రభుత్వానికీ తమబలం ఉండదని 28 గురు మాల్టా పార్లమెంటులోని కార్మిక సభ్యులు ప్రకటించారు.

## వచ్చేనెలలో నెహ్రూ విశ్రాంతిగైకొనవచ్చు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22

మే నెల ప్రారంభంనుండే కొన్ని వారాలపాటు ప్రధాని నెహ్రూ ప్రభుత్వ భారం, పార్టీ పనినుండి తప్పుకొని విశ్రాంతిని గైకొంటారని విశ్వసనీయమైన కాంగ్రెసు వర్గాలద్వారా తెలుస్తున్నది. ఈ నెలాఖరున కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకొ

అద్భుతమైన 6 వ సంయుక్తవారము

ఆంధ్ర ప్రదేశ్ అంతటా లక్షలాది ప్రజల అభిమానము చూరగొనుచున్న

బి. ఏ. యన్. ప్రొడక్షన్స్ వారి

# పేరంటాలక్క

(తెలుగు)

తారాగణం:- నాగేశ్వరరావు. అంజలీదేవి. రంగారావు. రేలంగి.

నిర్మాత, దర్శకుడు:- బి. ఏ. సుబ్బారావు.
సంగీతం:- ఎస్. రాజేశ్వరావు.

దీపక్ మహల్ ప్యారడైజ్
హైద్రాబాద్. సికింద్రాబాద్.
మరియు రాజరాజేశ్వరి వరంగల్.
[Cima] నవయుగ రిలీజ్.

2 వ మహత్తర వారం

అంజలీ పిక్చర్స్ * సువర్ణ సుందరి *

(నృత్యములు గేవాకలర్ లో)

తా॥ అంజలి, నాగేశ్వర్రావు, రాజసులోచన, సూర్యకళ, రేలంగి, పేకేటిశివరాం, గుమ్మడి.

దర్శకత్వం: వేదాంతం రాఘవయ్య.

సాగర్ - హైద్రాబాద్

నేడు 2 ఆటలు: 6-0 & 9-30 గం॥

Trupix ఫ్రియా విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి

జనత చిత్ర వారి

# "టాక్సి స్టాండ్"

తా॥ అనితగుహ, ఓంప్రకాశ్, సుందర్, చంద్రశేఖర్,

ప్యాలెస్ & రాజేశ్వర్

హైద్రాబాద్. సికింద్రాబాద్.

ప్యాలెస్ టాకీస్ లో గురువారమువరకు సా॥ 8-30 గం॥ ప్రత్యేకమ్యాటినీలు

శామ్ సుందర్ రిలీజ్.


## కాంగ్రెసు కార్యకర్తల కర్తవ్యం

ఇల్లెందు తాలూకా కాంగ్రెసు సమావేశంలో ఉద్బోధ

ఇల్లెందు, ఏప్రిల్ 22

ఇల్లెందు తాలూకా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం యితివల తాలూకాసంఘ అధ్యక్షులు శ్రీదమ్మిలాల్ అధ్యక్షతన జరుపబడింది. మండల సంఘాల అధ్యక్షులు మరియు తదితర ముఖ్య కార్యకర్తలు సమావేశంలో పాల్గొన్నారు. తాలూకా సంఘ కార్యదర్శి శ్రీ దాసరి వెంకట్రాములు ఇల్లెందు తాలూకా గ్రామాల పరిస్థితినిగురించివివరించారు. శ్రీయుతులు ఎస్. నారాయణరెడ్డి, పర్సా లక్ష్మీనర్సింహారావు, చేపూరి వెంకయ్య, సుగ్గల సత్యం, లక్ష్మీకాంతరావుగార్లు తదితర మండల కాంగ్రెస్ సభ్యులు తమతమ ప్రాంతాల పరిస్థితులను గురించి వివరించారు.

తాలూకా కమిటీ ప్రత్యేకాహ్వానంపై జిల్లా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శులు శ్రీ శీలం సిద్దారెడ్డి, రాయ్ హీరాలాల్ మోరియా సమావేశంలో పాల్గొన్నారు. సిద్దారెడ్డిగారు మాట్లాడుతూ తాలూకా మండల కాంగ్రెస్ సంఘాల విధులను గురించి తమ అభిప్రాయమును వెలిబుచ్చారు. మండల కమిటీల విధులను గురించి ఇంకా ఇలా అన్నారు:

కాంగ్రెసు నియమావళిని కార్యక్రమాలను ప్రజల్లో విరివిగా వ్యాప్తం చెయ్యాలి, వాటిని సరిగా ఆచరణలో పెట్టి ఇతరులనుగూడా ఆచరించేట్టు చేయాలి. మండల సంఘాలు కాంగ్రెస్ పటిష్ఠతకు ప్రాతిపదికలు. ఎంతవరకు మనం ప్రజా సమస్యల్లో భాగం పంచుకోమో కాంగ్రెసు సూచించిన అభివృద్ధి లక్ష్యం మేరకు చేరలేము. ఈ తాలూకా అన్ని ప్రాంతాల పరిస్థితులను శ్రద్ధగా పరిశీలించి తమ కాలం కొంత దీని అభివృద్ధికై కార్యకర్తలు వినియోగించవలె. పనిచేస్తూ మీరు ముందుకు పురోగమించేట్టయితే వెనక ప్రజల ఒత్తాసు మీకు సంపూర్ణంగా లభించగలదు

సిద్దారెడ్డిగారు ఇంకా కార్యకర్తల నుద్దేశిస్తూ వారికి విడివిడిగా వారివిధులను గురించి వివరించారు. ప్రభుత్వ కార్యాలయాలగురించి బొత్తిగా తెలియని అమాయక ప్రజలనేకమంది ఉన్నారు. వారికి అక్కడ పనులు జరక్క పరిస్థితులు తెలియక చాల కష్టనష్టాలకు గురౌతున్నారు. ఆ నిస్పృహాయ ప్రజల సమస్యలను, కష్టాలను తెలుసుకొని వారికి సహకరించే బాధ్యతగూడా కాంగ్రెస్ పైననే వుంది.

కీర్తిశేషులు ఆజాద్, సాంబమూర్తి గార్లపట్ల సానుభూతిని ప్రకటించడం గూడా జరిగింది.

శ్రీ శ్రీరంగం వెంకటేశ్వర్లుగారి వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

## ఔషధాల దిగుమతి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21

1958 ఫిబ్రవరిలో 1,00,14,017 విలువగల ఔషధాలు ఇండియాలోకి దిగుమతి చేయబడ్డాయి. దిగుమతి అయిన ఔషధాలనుండి 796 ఔషధాల నమూనాలు పరీక్షించబడ్డాయి. ఔషధాల చట్టం క్రింద ఫిబ్రవరిలో 0 లైసెన్సులు జారీచేయబడ్డాయి.

## చిత్తరంజన్ కర్మాగారం

చిత్తరంజన్ రైలింజన్ల కర్మాగారం 1957 డిసెంబరు నెలాఖరు నాటికి 625 బ్రాడ్ గేజి రైలింజన్లను ఉత్పత్తి చేసింది. దాదాపు 8 సంవత్సరాల క్రితం యీ కర్మాగారంలో ఉత్పత్తి ప్రారంభమైనది. 1950 జనవరి 20వ తేదీన యీ కర్మాగారంలో ఉత్పత్తి కార్యక్రమానికి ప్రారంభోత్సవం జరిగింది 4 ఏళ్ల అనంతరం అంటే 1954 జనవరి 6వ తేదీన యీ కర్మాగారంలో ఉత్పత్తయిన మొదట రైలింజను బయటికి వచ్చింది. ఆ తర్వాత అతి శీఘ్రగతిని రైలింజన్లు ఉత్పత్తి అవుతూవచ్చాయి. 200వ ఇంజను 1955 ఫిబ్రవరి 5వ తేదీన, 300వ ఇంజను 1955 నవంబరు 30వ తేదీన, 400వ ఇంజను 1956 ఆగస్టు 12వ తేదీన, 500వ ఇంజను 1957 మార్చి 25వ తేదీన 600వ ఇంజను 1957 నవంబరులోనూ కర్మాగారంనుంచి బయటికివచ్చాయి.

### భారత రైల్వేలకు ఇంధనం

దేశంలో ఉత్పత్తవుతున్న బొగ్గులో మూడింట ఒక వంతు భాగాన్ని భారత రైల్వేలు వాడుకుంటున్నాయి 1956-57వ సంవత్సరంలో దేశంలో బొగ్గు ఉత్పత్తి 4 కోట్ల 3 లక్షల 10వేల టన్నులు. రైల్వేలు ఆ మొత్తంలో 1 కోటి 32లక్షల టన్నుల బొగ్గునువాడుకున్నాయి. అంతకుముందు సంవత్సరంలో దేశంలో 3కోట్ల 84 లక్షల 60 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికాగా, రైల్వేలు ఒకకోటి 28 లక్షల టన్నుల బొగ్గును వాడుకున్నాయి.

### భారతీయులలో ప్రయాణానురక్తి

భారతప్రజలు ప్రయాణప్రియులా? రైళ్ళలోనే, భారత జనాభాలో నూరింట ఒకవంతు, అంటే దాదాపు 38 లక్షలమంది ప్రజలు రోజుకు సగటున ప్రయాణం చేస్తున్నారు. 1956-57 వ సంవత్సరంలో భారత ప్రయాణీకులు, రోజుకు సగటున 12 కోట్ల మైళ్ళదూరాన్ని (మొత్తంమీద) ప్రయాణం చేశారు. అంటే భూమధ్య రేఖ గుండా ప్రపంచం చుట్టూ 4800 సార్లు తిరిగినంత దూరమన్నమాట.

1941-42వ సంవత్సరంలో భారత ప్రజలలో సగటున ప్రతి లక్షమందికి 439 మంది చొప్పున రైలు ప్రయాణాలు చేశారు. 1956-57వ సంవత్సరం నాటికి ఆ సంఖ్య ప్రతిలక్షమందికి 1,065కు పెరిగింది. అంటే ప్రయాణాల సంఖ్య రెండున్నర రెట్లు పెరిగిందన్నమాట.

### మనరైలు బళ్ళ పని పాటవం

మన రైలుబళ్ళు రోజూ ఎంతెంత పనిచేస్తున్నాయి?

1956-57వ సంవత్సరపు లెక్కలను బట్టి చూస్తే ప్రయాణీకుల రైలు బళ్ళు మొత్తంమీద రోజుకు 325వేల మైళ్ళు ప్రయాణం చేస్తున్నాయి. ఇంకా గూడ్సు బళ్లు రోజుకు 237 మైళ్ళు ప్రయాణం చేస్తున్నాయి. మొత్తంమీద భారత దేశంలో రైలుబళ్ళు సంవత్సరం పొడుగునా సగటున రోజుకు భూమధ్య రేఖ ద్వారా భూగోళం చుట్టూ 25 సార్లు తిరిగి వచ్చేటంత దూరం ప్రయాణం చేస్తున్నాయన్నమాట.

### ఎలక్ట్రిక్ రైళ్లు

భారత దేశంలో ఎలక్ట్రిక్ రైళ్ళు ప్రయాణం చేసే రైలుమార్గాల నిడివిని ఆరురెట్లు పెంచాలని ద్వితీయ పంచవర్ష ప్రణాళిక నిర్దేశిస్తోంది. తొలి ప్రణాళికా కాలం చివరకు దేశంలో ఎలక్ట్రిక్ రైళ్ళుప్రయాణం చేసే రైలు మార్గాల నిడివి 240.24 మైళ్ళు మాత్రమే ఉంది. ద్వితీయ ప్రణాళికా కాలంలో ఆ నిడివిని మరో 1494 మైళ్ళు పొడుగించేందుకు పని జరుగుతోంది.

భారతదేశంలో మొట్టమొదట ఎలక్ట్రిక్ రైలుబండి 1925 ఫిబ్రవరి 3 వ తేదీన బొంబాయినుంచి ప్రయాణం చేసింది. మూడేళ్ళ తర్వాత పూర్వపు బెంగాలు, బీహారు మధ్యభారత రైల్వే మండలంలో మొదటి ఎలక్ట్రిక్ రైలుబండి 1927 జనవరి 8 వ తేదీన నడిచింది. ఆ తర్వాత మరో మూడేళ్ళ అనంతరం పూర్వపు దక్షిణ భారత రైల్వే మండలిలో 1931 మే 11 వ తేదీన మొదటి ఎలక్ట్రిక్ రైలు బండి ప్రయాణంచేసింది. ఇక ప్రాచ్య భారతావనిలో 1957 డిసెంబరు 14 వ తేదీన తొలిసారిగా హౌరానుంచి ఎలక్ట్రిక్ రైళ్ళు ప్రయాణం చేయడం మొదలెట్టాయి.

### రైలు మార్గాల నిడివి

భారతదేశంలో రైలు మార్గాల నిడివి ఇప్పుడు 85 వేల మైళ్ళను మించింది. ఆసియాలోకంతా మనదేశపు రైల్వే వ్యవస్థే పెద్దది. మన రైల్వే వ్యవస్థకు ప్రపంచంలో నాలుగవ స్థానం లభించింది స్వాతంత్ర్య సిద్ధి అనంతరం భారత రైల్వేలు 1016.7 మైళ్ళ పొడవైన కొత్త రైలు మార్గాలను నిర్మించాయి.

### రైలు ప్రయాణీకులు- లాభాలు

భారత రైల్వేలు 1956-57 వ సంవత్సర కాలంలో ప్రయాణీకులద్వారా సగటున మైలుకు 5.34 పైసలను అర్థించాయి. అదే దూరంలో ఒక టన్ను సామానులను చేరవేయడంద్వారా రైల్వేలు 11.8 పైసల ఆదాయం సంపాదించాయి.

1956-57 వ సంవత్సరంలో మొత్తం మీద 138 కోట్ల 20 లక్షల నుండి ప్రయాణీకులు రైళ్ళలో ప్రయాణంచేశారు. అయితే వారివల్ల రైల్వేలకు వచ్చిన ఆదాయం రైల్వేల మొత్తం ఆదాయంలో మూడింట ఒక వంతు భాగం మాత్రమే. సరకుల రవాణాద్వారా వచ్చిన ఆదాయం రైల్వేలకు మొత్తం ఆదాయంలో నూటికి 57.37 వంతులు.

అదే సంవత్సరంలో ప్రయాణీకులు రైలుబళ్లు మొత్తంమీద 11 కోట్ల 30 లక్షల మైళ్ళు ప్రయాణం చేశాయి. గూడ్సు బళ్ళు 8 కోట్ల 70 లక్షల మైళ్ళు మాత్రమే ప్రయాణం చేశాయి. అయినా గూడ్సు బళ్ళ ద్వారావచ్చిన ఆదాయం ప్రయాణీకుల బళ్ళద్వారా వచ్చిన ఆదాయం కంటె 85 కోట్ల రూపాయలు ఎక్కువ.

## చంబల్ ప్రాజెక్టుపురోగతి

యమునానది తాలూకు ఉపనదులలోకెల్లా పెద్దదైన చంబల్ ఇండియాలోని పెద్దరాష్ట్రాలయిన రాజస్థాన్, మధ్యప్రదేశ్ లగుండా ప్రవహిస్తోంది. 1959 లో గాంధీసాగర్ ఆనకట్ట నిర్మాణం పూర్తి అవుతుంది; అప్పుడీఆనకట్ట వర్షాకాలంలో ఈఉపనది అరగాణిలో పడే వర్ష జలాన్ని అంతనూ నిల్వచేసి వరిమ్మా కాలాలలో నీటిని క్రమబద్ధముగా విడుదలచేస్తూఉంటుంది. అంతేకాక ఈ ఆనకట్ట వద్ద నిర్మించబడే పవరుహౌసులు పెద్దఎత్తున విద్యుత్తును ఉత్పత్తి చేస్తాయి. గాంధీసాగర్ ఆనకట్టతో పాటే కోటా బారేజీ కూడా నిర్మించబడుతోంది. ఈబారేజీ గాంధీసాగర్ నుండి వచ్చే నీటిని రాజస్థాన్, మధ్యప్రదేశ్ లలోని నిర్జలప్రదేశాలకు మళ్ళించి, ఆ మరుభూములను సాగుకు లాయక్ అయేట్టు చేస్తుంది.

చంబల్ ప్రాజెక్టు మొత్తం మూడు ఘట్టాలలో నిర్వహించబడుతుంది కోటా బారేజీ, గాంధీసాగర్ ఆనకట్ట మొదటి ఘట్టానికి సంబంధించినవి నిర్మాణాలు తర్వాతి రెండు ఘట్టాలలో గాంధీసాగర్ కోటా బారేజీల మధ్య రాణాప్రతాప్ సాగర్, కోటా ఆనకట్టలు అనే మరి రెండు ఆనకట్టలు నిర్మించబడతాయి. వీటితో పాటు మరో రెండు పవరు స్టేషన్ లను కూడా నిర్మించడం జరుగుతుంది; విద్యుత్సరఫరా వ్యవస్థ మరింత విస్తృతం చేయబడుతుంది-

### గాంధీసాగర్ ఆనకట్ట

గాంధీసాగర్ ఆనకట్ట నిడివి 1685 అడుగులు, ఎత్తు 204 అడుగులు ఉంటుంది. దీని నిర్మాణం 1954 లో ప్రారంభించబడింది; రాయి సుస్థిరమైనందుతో దీనిని కడుతున్నారు. సిమెంటు కాంక్రీటుకు బదులు రాయి సున్నంవాడడంవల్ల, 15,000 టన్నుల సిమెంటు ఆదా అవుతుంది. పవరుహౌసు, స్పిల్వేమొదలైన భాగాలలో మాత్రమే కాంక్రీటు ఉపయోగించబడుతోంది.

### పవరు హౌసు

గాంధీసాగర్ పవరుహౌసు నిడివి 811 అడుగులు, వెడల్పు 55 అడుగులు ఉంటుంది. 23,000 కిలోవాట్ల విద్యుదుత్పాదనశక్తిగల్గిన జెనరేటింగుసెట్లు ఇందులో అమర్చబడి ఉంటాయి. పవరుస్టేషన్ల నిర్మాణం 1957 అక్టోబరు 2 వ తేదీన ప్రారంభింపబడింది. పవరుహౌసు వచ్చే సంవత్సరాంతము నాటికిపని ప్రారంభించగలదనిభావించబడుతోంది-

### కోటా బారేజి

కోటాబారేజీ ఎత్తు 120 అడుగులు ఉంటుంది. ఈ బారేజీ స్పిల్వేలో ఒక రాతికి అమర్చబడుతుంది. బారేజీకి గేట్లు, తుంగభద్రలోని ప్రభుత్వ వర్క్షాపులలో తయారు చేయబడుతున్నాయి- వచ్చే సంవత్సరాంతము నాటికి బారేజీ నిర్మాణం పూర్తి కాగలదని భావించబడుతోంది.

ఈ బారేజినుండి రెండు కాల్వలు త్రవ్వబడతాయి. ఈ కాల్వలలో కుడివైపు కాల్వ పెద్దది. దీనిలో 7 వేల క్యూసెక్కుల నీరు ప్రవహిస్తుంది. ఎడమ కాల్వలో 1500 క్యూసెక్కుల నీరు ప్రవహిస్తుంది-

### ఖర్చులు, ప్రయోజనాలు

తాజా అంచనాలను బట్టి చంబల్ ప్రాజెక్టు ప్రథమ ఘట్టం కింద 63.59 కోట్లు ఖర్చౌతుంది. ప్రథమ ఘట్టము పూర్తి అయితే, 80 వేల కిలోవాట్ల విద్యుత్తు లభించడమే కాకుండా, 11 లక్షల ఎకరాలకుసాగునీటిసౌకర్యాలు లభించగలవు.

చంబల్ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయినప్పుడు, గాంధీసాగర్, మాలియా ప్రపాతం, కోటానగరంవినోదయాత్రికులను విశేషంగా ఆకర్షించగలవు.

## రేడియో

### హైద్రాబాద్

గురువారం ఏప్రిల్ 24

405.4 మీటర్లు (740 కిలోసై)

ఉ॥ 6-50 సుప్రభాత్. (క) కార్యక్రమ వివరణ 7 00 తె-వా. 7-15 కర్ణాటక గాత్రసంగీతం, 7-45 క-వా, 8-00 అం-వా, 8-15 హిం-వా: 8-30 హిందూస్థానీ సంగీత పాఠం, 8-45 ప్రాంతీయ సుగమ్ సంగీత్ (క), 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 రాగ్దరీ (క), 12-50 మ-వా, 1.00 మహిళామండలి (మదరాసు నుండి రిలే), 1-30 వాద్యగోష్ఠి: నిలయ విద్వాంసులు, 1-50 తె-వా, 2-00 సుగమ్ సంగీత్ (క), 2-10 ఉ-వా, 2-20 సుగమ్ సంగీతము (క), 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామసీమ విశేషాలేమిటి? రామచంద్ర కృపాళు తులసీదాస్ భజన్. వ్యవసాయగోష్ఠి, క్లారినెట్ వాద్యము, వార్తావళి, మర్రిచెట్టుక్రింద లోకాభి రామాయణము, ప్రకటనలు, ధరలు, వాతావరణము, 7-00 తె-వా, 7-15 రాష్ట్ర పరిపాలనా విషయాలు చర్చ. 7-30 రాజాజీ కట్టుకథలు ప్రసంగము, 7-40 విరామ సంగీతము, 7-45 రాగం, తానం, పల్లవి వింజమూరి వరదరాజ అయ్యంగార్, 8-30 రేడియో వార్తావాహిని, 8-40ఆంధ్రప్రదేశ్ జానపద గీతాలు (మద్రాసు నుండి రిలే), 8-55 విరామ సంగీతము. 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9 30 కర్ణాటక గాత్ర సంగీతము, 10-00 బాలకృష్ణ రావు తుల్సీ:భయాల్, 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

### విజయవాడ

357.1 మీటర్లు (840 కిలోసై)

6-30 శుభోదయం, శంకరాచార్యం- శంకరాభరణం (ఆది) దీక్షితర్ 6-35ప్రసారతరంగిణి 6-40 భక్తిరంజని (ఎ.క), శంకరాచార్య స్తోత్రం 7-00తె-వా, 7-15 టి ఆర్. మహాలింగం వేణువు (ఎ.క).వికిబోణి భైరవి (ఆట) రామా నీపై- కేదారం (ఆది) ఎవరు రానిను విన- మోహన (ఆది) 7-45 సంగీతశిక్షణ 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 1-00 మహిళామండలి (మద్రాస్నుండి రిలే) 1-30శాస్త్రీయ సంగీతము (క), 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, విశేషాలేమిటి? రామచంద్ర కృపాళు తులసీదాస్ భజన్, వ్యవసాయ గోష్ఠి, క్లారినెట్ వాద్యము, వార్తావళి, మర్రిచెట్టుక్రింద లోకాభి రామాయణం, ప్రకటనలు, ధరలు, వాతావరణము 7-00 తె-వా, 7-15 రాష్ట్ర పరిపాలనా విషయాలు చర్చ (హైదరాబాద్ నుండి రిలే 7-30 రాజాజీ కట్టుకథలు, ప్రసంగము (హైదరాబాద్ నుండి రిలే) 7-40 విరామ సంగీతము 7-45 రాగం, తానం, పల్లవి వింజమూరి వరదరాజ అయ్యంగార్ 8-30 రేడియో వార్తావాహిని 8-40 ఆంధ్ర ప్రదేశ్ జానపద గీతాలు (మద్రాస్ నుండి రిలే) 8-55 విరామ సంగీతము (క), 9-00 అం-వా, 9-15 రాగ్ రంగ్- వివిధ భారతి కార్యక్రమము (రిలే) 9-30 సర్వజ్ఞుడు నాటిక రచన: విశ్వనాథ సత్యనారాయణ 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

## 'డిమాండ్స్ డే' జరపాలని నిర్ణయం

వెనుకబడిన తరగతుల మహాసభచే

హైద్రాబాద్, ఏప్రిల్ 22

తమ అభ్యర్థనలమీటో ప్రజల దృష్టికితెచ్చి వాటిని ప్రభుత్వం ఆమోదించేందుకు దోహదం చేసేనిమిత్తం "డిమాండ్స్ దినోత్సవం" ను జరపాలని అఖిలభారత వెనుకబడిన తరగతుల ప్రథమ మహాసభ నిర్ణయించినది. ఈ దినోత్సవం ఎప్పుడు జరగాలో తరువాత ప్రకటించబడును.

కేంద్ర మంత్రి శ్రీ పంజాబ్ రావు దేశ్ముఖ్ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు

వెనుకబడిన తరగతులకు విద్యాసంస్థలలో సీట్లు రిజర్వు చేయాలనీ, వెనుకబడిన తరగతుల అభివృద్ధికి సౌకర్యాల్ని ఎక్కువ చేయాలనీ, కాకా కాలేల్కర్ నివేదికను అమలు జరపాలనీ ప్రభుత్వాన్ని కోరుతూ మహాసభ తీర్మానాలుచేసింది.

మరో తీర్మానంలో భూదానం భూముల్ని పంపిణీచేయడంలో వెనుకబడిన తరగతులలోని భూములు లేని వారిని దృష్టిలో ఉంచుకోవాలని కోరబడింది.

డెట్ ముఱికిని నవీన పద్ధతిన ఓడించును

det
d detergent
e for all cleaning purposes
t SWASTIK OIL MILLS LTD., BOMBAY.

డెట్- భారతదేశపు ప్రథమ సింథెటిక్ శుభ్రపరచు వస్తువు. ఇది సబ్బుకంటె ఉత్తమమైనది ఎందువల్లననగా:
ఇది ముఱికిని తీసివేయును అన్ని రకముల బట్టలు ముఖ్యముగా నిలాన్స్ అండ్ సిల్కులనేత నాణ్యమును కాపాడును.
వేడి నీళ్లు లేక చల్లని నీళ్లతోనైనను సమానముగా పనిచేయును.
నేల ముఱికికాలువ, వంట సామగ్రి, తలుపులు, కార్లు శుభ్రపరచుటకు స్వేచ్ఛగా వాడవచ్చును.
డెట్ను వాడండి- జాతి యొక్క ఉతుకు పని అలవాట్లలో విప్లవము తెచ్చు మాలిన్యనిరోధి.

స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లిమిటెడ్. బాంబె

నేటి రాత్రి నేటి రాత్రి

ఉత్తమ సంగీతమయ చిత్రము.

సెరఫిమ్ పిక్చర్స్ వారి

# 'జిందగి - యు - తూఫాన్'



తా॥ నూతన్ - ప్రదీప్కుమార్ - జానీవాకర్ - యాకుబ్ - ఓంప్రకాశ్.

జమ్ఝుద్ మహల్ & అజంత

హైద్రాబాద్. సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు: 3-15, 6-15, 9-30 గం॥ నేడు 2 ఆటలు; 6-30, 9-30 గం॥

మరియు లిబర్టి - నాందేడ్. చిత్రా- ఔరంగాబాద్.

CIMA అమర్ పిక్చర్స్ రిలీజ్.

నేటి రాత్రి నేటి రాత్రి

ఇంపైన సంగీతము ఉల్లాసకరమైన నృత్యములతో నిండిన ఉత్తమ కథానిక.

వర్మా పిక్చర్స్ వారి

# * నైట్ క్లబ్ *

తా॥ అశోక్కుమార్ - కామినికౌసల్ - ముబారక్ - మారుతి.

అశోక్ & మనోహర్

హైదరాబాద్. సికిందరాబాద్.

నేడు 2 ఆటలు: 6-30; 9-30 గం॥

(Trupix) విజయ రిలీజ్.

## టెండరు నోటీసు

కాచిగూడ గుడ్సుషెడ్ నుండి హైదరాబాద్ నగరములోఉన్న మా పంచదార గోదాములకు పంచదారను హుండెకారి మరియు రవాణా చేయుటకుగాను సీల్డుటెండర్లు కోరబడుచున్నవి. టెండరులో పేర్కొనబడు రేటు వేగనులనుండి దింపుట, లారీలు లేక బండ్లలోకి ఎక్కించుట గోదాములకు రవాణాచేయుట, గోదాములవద్ద దింపుట, గోదాములలో పేర్చుట మొదలగు చార్జీలు ఇమిడిఉండవలెను.

టెండర్లు ఈ క్రింద పంతకముచేసినవారికి 1958 సం॥ మే 1 వ తేది సా॥ 1-0 గంటలోపు అందునట్లు పంపవలెను. ఎన్నెస్టు పైకముక్రింద రు. 250/- మా అకౌంట్సు డిపార్టుమెంటులో జమచేసి అట్టిరసీదును టెండరుతో జమచేసి పంపవలెను. టెండరు అంగీకరించనిపక్షమున ఈ పైకము వాపసుఇవ్వబడును. టెండరు అంగీకరింపబడిన యెడల టెండరుదారు మేము నియమించుప్రకారము నగమ మరియు పర్సనల్ సెక్యూరిటి ఇవ్వవలసిఉంటుంది.

ఏ టెండరుగాని ఎట్టికారణములు చెప్పకుండా పూర్తి టెండరును గాని లేక అందులో కొంతభాగము గాని అంగీకరించుట లేక నిరాకరించే అధికారము మాలోఉంచుకున్నాము.

పర్చేజ్ డిపార్టుమెంట్

ది నిజామ్ సుగర్ ఫ్యాక్టరి లిమిటెడ్

ది వర్మా ఫార్మసి ప్రై. లిమిటెడ్ పూనా-2

డెఖ్ జాల్

ఇది నల్లులకు శ్రేష్ఠమైన మందు. ఇది ఇండ్ల యందు తప్పని సరిగా యుండవలసినఔషధరాజము- నల్లులను నాశనము చేయును. ఒకసారి దీనిని వాడిన దీని ప్రయోజనము మీకే తెలియును.

ప్రతిచోట అమ్మబడును.

నేడు 2 ఆటలు: 6-30, 9-30 గం॥

రోజుకు రెండాటలు 6-30 9-30

గ్రేట్ హెర్క్యూలియన్ సర్కస్

పెరేడ్ గ్రౌండ్, సికిందరాబాద్.

## నేటి బంగారు వెండి ధరలు

గుబ్బా బుచ్చయ్యగారి వెంకటేశంకమీషన్ షాపు
టెలిఫోన్ నెం 4911
హైదరాబాదు, ఏప్రిల్ 22

120 - శేర్లు. పల్లా ఒక్కంటికి

| | | |
|---|---|---|
| దొడ్డుబియ్యం | 47-8-0 | 50-0-0 |
| సెంబట్లు కొ॥ | 50-0-0 | 53-0-0 |
| సాంబట్లు కొ॥ | 57-0-0 | 60-0-0 |
| సాంబట్లు పా॥ | 64-0-0 | 70-0-0 |
| నూకలు | 29-0-0 | 33-0-0 |
| వరంగల్ సాం॥ పా॥ | 70-0-0 | 75-0-0 |
| కందులు పెద్దవి | 45-0-0 | 45-8-0 |
| కందులు చిన్నవి | 40-4-0 | 40-14-0 |
| మినుములు | 52-0-0 | 53-14-0 |
| సెనగలు | 37-0-0 | 38-8-0 |
| బెల్లం | 33-0-0 | 38-8-0 |
| పెసర్లు కొత్తవి | 53-0-0 | 58-8-0 |
| తెల్లజొన్నలు | 33-0-0 | 38-0-0 |
| పచ్చజొన్నలు | | 32-8-0 |
| మిరపకాయలు | 120-0-0 | 170-0-0 |
| పసుపు | | 55-0-0 |
| వుల్లిగడ్డ కొ॥ | 5-0-0 | 9-0-0 |
| చింతపండు కొ॥ | 34-0-0 | 43-0-0 |
| చింతపండు పా॥ | 20-0-0 | 26-0-0 |
| తెల్ల నువ్వులు | 100-0-0 | 105-0-0 |
| బోధన్ శక్కర | (సం॥18) | 108-0-0 |
| పెద్దకందిపప్పు | 58-0-0 | 63-0-0 |
| చిన్నకందిపప్పు | 59-0-0 | 64-0-0 |
| సెనగపప్పు | | 45-8-0 |
| పెసరపప్పు | 78-0-0 | 80-0-0 |
| మినుపపప్పు | 71-0-0 | 73-0-0 |
| లంకపిండి | 49-0-0 | 49-8-0 |
| ఆముదాలు | | 61-0-0 |

12 శేర్ల మణుగు

| | | |
|---|---|---|
| అల్లం | 3-0-0 | 3-8-0 |
| యెల్లిగడ్డ | 4-8-0 | 7-4-0 |
| పల్కు నూనె | | 15-2-0 |
| ఆలుగడ్డలు | | 4-0-0 |

వెండి, బంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య దుకాణం.
సిద్దంబర్ బజారు, ఫోన్ : 4890.
హైద్రాబాద్, ఏప్రిల్ 22

| | |
|---|---|
| బంగారం | 113-0-0 |
| అశోకచీపులు | 113-8-0 |
| సవరను | 71-8-0 |
| వెండి తు. 100 కి. | 199-8-0 |
| వెండి తు. 1 కి. | 2-0-3 |



తిరువేంద్రంలోని ప్రభుత్వ మ్యూజియంలో గల సోమస్కంద కాంస్య విగ్రహాన్ని చిత్రంలో చూడవచ్చును.

# ప్రణాళికా లక్ష్యసిద్ధికి భారత రైల్వేల కృషి

శ్రీ ఎస్. కె. ముఖర్జీ,
(చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు, సదరన్ రైల్వే)

ద్వితీయ ప్రణాళికను ప్రారంభించి అప్పుడే రెండేళ్ళయింది. ఈమధ్య విదేశ మారక ద్రవ్యం ఇబ్బందులు చాలవరకు తొలగడంతో భారత రైల్వేల భవిష్యత్తు ఆశాజనకంగా ఉంది.

అంతర్జాతీయ పునర్నిర్మాణ బ్యాంకు 42కోట్ల 84లక్షలరూపాయల అప్పును మంజూరు చేసింది. విదేశాల నుంచి 33 92 కోట్ల రూపాయల విలువైన 5.22 లక్షల టన్నుల ఉక్కు భారతదేశానికి దిగుమతి అవడం ప్రారంభించింది. రైల్వేలకు కావలసిన కొయ్యస్లీపర్లు కూడా దిగుమతి అవుతున్నాయి. దానిలో భారత రైల్వేలు తాము నిర్ణయించుకొన్న ప్రణాళికా లక్ష్యాలను సాధించడానికి అవకాశం కలిగింది.

పూర్వపు ఎమ్.ఎన్.ఎమ్ రైల్వేను, ఎస్. ఐ. రైల్వేను మైసూరు స్టేట్ రైల్వేను కలిపి 1951 ఏప్రిల్ నెలలో దక్షిణమండల రైల్వేను ఏర్పాటుచేశారు. మద్రాసు, కేరళ, మైసూరు, ఆంధ్ర, బొంబాయి రాష్ట్రాలకు ఈ రైల్వేమండలం విస్తరించిఉంది. ఈ రైల్వే మండలంలో మొత్తం రైల్వే మార్గాల నిడివి 6159,96 మైళ్ళు. ఇందులో బ్రాడుగేజి రైలు మార్గాల పొడవు 1858,34 మైళ్లు. మీటరుగేజి రైలు మార్గాల పొడవు 4205.32 మైళ్ళు. నేరో గేజి రైలు మార్గాల పొడవు 95.72 మైళ్లు. బ్రాడు గేజి రైలు మార్గం బెజవాడ మీదుగాబొంబాయి-మద్రాసులమధ్య ఢిల్లీ-మద్రాసులమధ్యకలకత్తా-మద్రాసులమధ్య ట్రంకు మార్గంలో ఉంది. మద్రాసునుంచి మంగుళూరుకుకూడా బ్రాడుగేజి రైలుమార్గంఉంది. మొత్తం రైలుమార్గాల పొడవులో బ్రాడుగేజి రైలుమార్గం పొడవు నూటికి 30 వంతులే అయినా వీటిద్వారా జరుగుతున్న సరుకురవాణా, ప్రయాణాలు చాలా అధికం.

మీటరుగేజి రైలుమార్గంలో ప్రధానంగా పేర్కొనదగినవి. మద్రాసు నుంచి తిరువనంతపురం వరకునూ, మచిలీపట్నంనుంచి పూనావరకునుగల రైలుమార్గాలు. ఈ రైలు మార్గంలో పనిచేస్తున్న రైలింజన్లు వాగన్లుకూడా చాలా పురాతనమైనవి. ద్వితీయ ప్రణాళిక ప్రారంభమయ్యేనాటికి పాతబడిపోయిన రైలింజన్ల శాతం బ్రాడుగేజి 21.9 పాతబడిపోయిన మీటరుగేజి రైలింజన్ల శాతం 31.4 ఇలాగే వాగన్లు కూడా పాతబడిపోయి ఉన్నాయి. అందువల్ల వీటి స్థానంలో కొత్తవాటిని ప్రవేశపెట్టవలసిన అవసరం ఏర్పడింది.

ఉత్తరాదినుంచి దక్షిణాదికి దిగుమతి అవుతున్న సరుకుల మొత్తం చాలా విస్తారంగా ఉండగా దక్షిణాది నుంచి ఉత్తరాదికి ఎగుమతి అయ్యే సరుకుల మొత్తం చాలా తక్కువగా ఉంది. ఉత్తరాదినుంచి బొగ్గు, ఇనుము, ఉక్కు, ఆహార ధాన్యాలు, పప్పుదినుసులు, పంచదార, ఎరువులు, అనేక రకమయిన వాడకం వస్తువులు దక్షిణాదికి దిగుమతి అవుతున్నాయి. దక్షిణాదినుంచి ఉప్పు, బెల్లం, బెజవాడ ప్రాంతంనుంచి బియ్యం ఉత్తరాదికి ఎగుమతి అవుతున్నాయి. ఆయా పంట కాలాలలో బంగాళ దుంపలు, మామిడి, అరటిపండ్లు పళ్ళు కూడా ఎగుమతి అవుతున్నాయి. ఏమైనా ఉత్తరాదినుంచి వచ్చే దిగుమతి సరుకుల మొత్తంతో పోల్చిచూస్తే ఇవి చాలాతక్కువ అని చెప్పవచ్చు.

ప్రయాణీకుల ద్వారా రైల్వేలకు వస్తున్న ఆదాయం రైల్వే మొత్తం ఆదాయంలో నూటికి 40 వంతులు. 1938-39 నుంచి 1956-57 వరకు రైళ్ళ సంఖ్య తగ్గినా ఇంకా రద్దీతగ్గనే లేదు.

ద్వితీయ ప్రణాళిక క్రింద సాగుతున్న పారిశ్రామికాభివృద్ధి కృషికను గుణంగా రవాణా సౌకర్యాలను పెంపొందించవలసి ఉంది. ద్వితీయ ప్రణాళిక క్రింద సాధించబడనున్న లక్ష్యాలను క్రింది పట్టికనుబట్టి తెలుసుకోవచ్చును:

రోజుకు రవాణా అవుతున్న సరుకు వాగనులు

| | ప్రస్తుతం | లక్ష్యం |
|---|---|---|
| వాల్తేరు | 270 | 400 |
| బెజవాడ | 325 | 400 |
| రాయచూరు | 210 | 300 |

ఇందుకుగాను రైలు మార్గాలను మరమ్మతు చేయవలసి ఉంది. పాత ఇంజన్లు, వాగన్లస్థానంలో కొత్తవాటిని ప్రవేశపెట్టవలసిన అవసరం ఉంది. ద్వితీయ ప్రణాళిక క్రింద ఈ రైల్వే మండల అభివృద్ధికి కేటాయించబడిన 134.47 కోట్ల రూపాయలలో అంట

## నౌకాదళం ప్రాముఖ్యం

అడ్మిరల్ కార్లిల్ వీడ్కోలు సందేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21

నౌకా వ్యాపారాభివృద్ధికి, పారిశ్రామికాభివృద్ధికి నౌకాదళం దోహదం చేస్తూ వచ్చిందనీ, దేశంలో వైజ్ఞానిక రంగంలో పురోభివృద్ధి సాధించబడుతున్న కొద్దీ నౌకాదళం ప్రాముఖ్యం కూడా పెరుగుతోందని, ఉద్యోగ విరమణచేస్తున్న నౌకాదళ ప్రధాని వైస్ అడ్మిరల్ సర్ స్టీవెన్ కార్లిల్ శనివారంనాడు ఆకాశవాణి ఢిల్లీ కేంద్రం నుంచి వీడ్కోలు సందేశం ఇస్తూ పేర్కొన్నారు. ప్రపంచంలో రోజురోజుకూ కొత్త కొత్త ఆయుధాలు వస్తున్నప్పటికీ ప్రపంచ దేశాలకు సముద్రాలను వినియోగించుకోవలసిన అవసరం ఉన్నంత వరకూ నౌకాదళాల ప్రాముఖ్యం తగ్గబోదని ఆయన అన్నారు.

ఆయన అయిదారు రోజులలో భారతదేశంనుంచి స్వదేశానికి వెడుతున్నారు. భారత నౌకాదళ ప్రధాని పదవిని నిర్వహించిన వారిలో యీయన తొమ్మిదవవారు, ఈయన తర్వాత ఆ పదవిని అడ్మిరల్ కటారి రామదాసు స్వీకరిస్తారు.

భారత ప్రధాని. భారత రక్షణ మంత్రుల నాయకత్వంక్రింద పనిచేయగలగడానికి తాను గర్విస్తున్నానని వారు తనపై చూపిన ఆదరాభిమానాలకు తన కృతజ్ఞతను తెలియజేస్తున్నానని ఆయన అన్నారు.

భారత నౌకాదళం దినదినాభివృద్ధి చెందాలనీ, భారత ప్రజలు శ్రేయోసౌభాగ్యాలతో వర్ధిల్లాలనీ ఆంటూ ఆయన తన శుభాకాంక్షలు తెలియజేశారు.

### ఎ.ఐ.సి.సి. డెలిగేట్లు

హైద్రాబాద్, ఏప్రిల్ 22

ఎ.ఐ.సి.సి. ప్రతినిధులుగా శ్రీమతి చోడగంఅమ్మన్న రాజా, శ్రీమతిసుల్తానా దేవి, శ్రీసి. శ్రీరాములు, అడ్వకేట్ గారల నామినేషన్‌ను ఎ.ఐ.సి.సి. ఆమోదించినది.

మార్గాలను వెయ్యడానికి, మీటరుగేజి మార్గాలను బ్రాడుగేజి మార్గంగా మార్చడానికి, ముఖ్యమైన రైల్వే యార్డులను అభివృద్ధి చెయ్యడానికి, అదనంగా క్రాసింగు స్టేషన్లను ఏర్పాటు చెయ్యడానికి 52.76 కోట్ల రూపాయలు, రైలుమార్గాల మరమ్మత్తుకు 18 525కోట్ల రూపాయలు, కొత్త రైలింజన్లను, కొత్త వాగన్లను ప్రవేశ పెట్టడానికి 28.03 కోట్ల రూపాయలను కేటాయించారు. ఇందులో బెజవాడ నుంచి గూడూరువరకు కొంతవరకు అంటే 106న్నర మైళ్ళదూరంలోనూ, సామర్లకోటనుంచి రాజమండ్రివరకు 31.25 మైళ్ళదూరంలోను, ఆర్కోణం నుంచి జాలార్ పేటవరకు 90 మైళ్ళ దూరంలోను, జాలార్ పేట నుంచి ఈరోడ్ వరకు 56.04 మైళ్ళదూరంలోను రేణిగుంట నుంచి ఆర్కోణం వరకు 41.50 మైళ్ళదూరంలోనుబంటమార్గాలను వేసే కార్యక్రమం ఉంది.

బెజవాడనుంచి మచిలీపట్నంవరకు 50మైళ్ళదూరంలోను గుడివాడనుంచి భీమవరంవరకు 41 మైళ్ళదూరంలో మీటరుగేజి రైలుమార్గాన్ని బ్రాడ్ గేజిమార్గంగా మార్చుతారు. బెజవాడ నుంచి విట్రగుంటవరకు 89మైళ్ళదూరములోమాత్రమే బంటమార్గం వేసేపని ఇప్పుడు ఇంకా సాగుతోంది. గోదావరి, పాలకొల్లు, వీరవాసరం, తణుకు రైలుస్టేషన్లను క్రాసింగు స్టేషన్లగా మార్చారు. రాయచూరు, బెజవాడ, రాజమండ్రి, తెనాలి రైల్వే యార్డులను అభివృద్ధిచేసే కృషి ఇంకాజరుగుతోంది.

### రైలు మార్గాల మరమ్మతు

ద్వితీయ ప్రణాళికలో రైలు మార్గాల మరమ్మతు నిమిత్తం కేటాయించిన 18.52 కోట్ల రూపాయలలో 3.52 కోట్ల రూపాయల మొత్తాన్ని ద్వితీయ ప్రణాళిక తొలి సంవత్సరంలోగా, మరో 1.67 కోట్ల రూపాయల మొత్తాన్ని 1957 డిసెంబరు నెలాఖరు వరకూనూ ఇందుకోసం వెచ్చించారు. బ్రాడ్ గేజి రైలుమార్గంలో 55 మైళ్ళ దూరంలోనూ మీటర్ గేజి రైలు మార్గంలో 35 మైళ్ళ దూరంలోనూ కొత్త స్లీపర్లనువేసే పని జరుగుతోంది.

### కొత్త రైలింజన్లు

కొత్త రైలింజన్లు, రైలు పెట్టెలను, వేగన్లను ప్రవేశపెట్టడానికిగాను ద్వితీయ ప్రణాళికా కాలంలో 28.03 కోట్లరూపాయలు కేటాయించబడింది. ఇందుకై ప్రణాళిక మొదటి సంవత్సరంలో 12.12 కోట్ల రూపాయలు, నిరుడు సంవత్సరాంతంవరకూ 90 లక్షల రూపాయలు వెచ్చించబడింది.

ద్వితీయ ప్రణాళిక క్రింద ఈ మండల రైల్వే క్రింద పేర్కొన్న విధంగా కొత్త రైలింజన్లు, పెట్టెలు, వేగన్లను ప్రవేశపెట్టనున్నది.

| | బ్రాడ్ గేజి | మీటర్ గేజి |
|---|---|---|
| రైలింజన్లు | 11 | 93 |
| రైల్వేబోగీలు | 175 | 291 |
| ఇతర రైలుపెట్టెలు | 278 | 184 |
| వేగన్లు | 4707 | 8463 |

## ఈజిప్ట్‌లోని భారతీయ ప్రొపోస్టుదళం

కైరో, ఏప్రిల్ 22

ఈజిప్టులోని భారతీయ ప్రొపోస్టు దళం అందరికీ అనురాగపాత్రమైంది. ఎర్రి అంచుగల తలపాగాలు ధరించి తళ తళ మెరిసే దీపులలో తిరిగేయీ భారతీయ ప్రొపోస్టుదళం భారతీయ సాయుధ సైన్యాలకు నిజంగా గర్వకారణం. ఆగంతుకులు యీ దళం శాలూకు సిబ్బందినిచూసి ముగ్ధులైనందు దొరికినప్పుడల్లా వారిఫొటోలు తీస్తూ ఉంటారు. ఈదళం పరిమాణానికి చిన్నదైనా, చాలా గురుతరమైన బాధ్యతను నిర్వహిస్తోంది. ఈదళం అహోరాత్రులు గస్తీతిరుగుతూ భద్రతా రక్షణలో తోడ్పడుతారు.

సైన్యంలో క్రమశిక్షణను కాపాడడం, నేరాలను నివారించడం, భద్రతకు భంగం కల్గకుండా చూడడం ఈ ప్రొపోస్టు దళం విధులు. ఉత్సవాలు వచ్చినప్పుడు లేదా ప్రముఖ వ్యక్తులు వచ్చినప్పుడు కళ్లకునదురుగా కన్పించే దుస్తులతో యీదళం విన్యాసాలుజరిపి ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తుంది. సమితి కార్యదర్శిదాగ్ హమ్మర్షెల్డు ఈజిప్టులోని భారతీయరాయబారి,నవాబ్ అలీయావర్ జంగ్‌లు గాజాలోని సమితిఅత్యవసర సైన్యాలను సందర్శించడానికి వచ్చినప్పుడు, యీదళం శాలూకు సిబ్బందివారితో కూడా తిరుగుతూ వారికి పైలట్లుగా పనిచేశారు. క్రిస్మస్ సమయంలో శ్రీ హమ్మర్షెల్డు వచ్చారు అప్పుడు యీపైలటుదళానికి కాప్టెన్ కె. విశ్వనాథ్ నాయకత్వం వహించారు. అలాగే భారతీయ రాయబారి వచ్చినప్పుడు జమేదార్ రామనారాయణ్ సింగ్ పైలటు దళానికి నాయకత్వం వహించారు.

సమితి అత్యవసర సైన్యం 1957 మార్చిలో గాజా ప్రాంతాన్ని స్వాధీనపరుచుకొన్నప్పుడు, ఆప్రాంతములో మొట్టమొదటగా అడుగుపెట్టిన మిలిటరీ పోలీసులలో కమాండింగు ఆఫీసరు కాప్టెన్ ఓ.పి. చంద్రి, ఆయన సిబ్బంది ఉన్నారు. భారతీయ ప్రొపోస్టు దళం శాలూకు ఇద్దరు సభ్యులు, ప్రధానకార్యాలయంసమితి అత్యవసర సైన్యంలోని ప్రొపోస్టు దళం, ఈజిప్టు సివిలు పోలీసు వీటి శాలూకు ఒక్కొక్క సభ్యుడు కలిసి సంయుక్తంగా గస్తీ తిరుగుతూ ఉంటారు. సమితి అత్యవసర సైన్యాలలో క్రమశిక్షణను కాపాడే నిమిత్తం కైరోలోని సమితి అత్యవసర సైన్యం శాలూకు కేంద్రానికి యీ యానిటుకు చెందిన నలుగురు సభ్యులు అనుబంధించబడి ఉన్నారు.

## గాజాలోని భారతీయ ఆర్డినాన్సు దళం

గాజా, ఏప్రిల్ 22

గాజాలోనిసమితి అత్యవసర సైన్యంలోని భారతీయ సైనిక ఆర్డినాన్సు దళంలో వివిధ తరహాలకు చెందిన సిబ్బంది 59 మంది ఉన్నారు. వీరికి కాప్టెన్ ఆర్. నారిన్ నాయకత్వం వహిస్తున్నారు. విదేశాలలోఉంటున్న ఆర్డినాన్సు సిబ్బంది దైనందిన కార్యకలాపాలనిర్వహణ స్వదేశంలో అంత సాఫీగాసాగదు. సమితి అత్యవసర సైన్యంలోని ఉన్న వివిధ పటాలాలకు సులభంగా అర్థమయ్యే విధానాలను రూపొందించి, వాటిని అవలంబించవలసి ఉంటుంది. ఈ అంతర్జాతీయ సైన్యంలోని ఇంగ్లీషుభాషగాని పటాలాలతో వ్యవహరించడం ఒక్కొక్కసారి చాలా దుష్కరంగా పరిణమిస్తుంది. ఒకరి భావాలనుఒకరు అవగాహన చేసుకోడానికి చాలా తికమక పడవలసి వస్తుంది.

భారతీయ సైనిక ఆర్డినాన్సు దళం 1957మేలో సమితి అత్యవసరసైన్యపు ఆర్డినాన్సు కంపెనీలో చేరింది. కాప్టెన్ ఆర్. నారిన్ భారతీయసైనిక ఆర్డినాన్సుదళానికి నాయకత్వం వహించడమే కాకుండా; సమితి అత్యవసర సైన్యపు ఆర్డినాన్సు కంపెనీకి ఆర్డినాన్సుస్టోర్సు ఆఫీసరుగా కూడా పనిచేస్తున్నారు. రాఫాలో ఉన్న సమితి అత్యవసర సైన్యపు ఆర్డినాన్సు కంపెనీలో స్వార్థత్యాగం అంతర్జాతీయ సౌభ్రాత్రభావం స్ఫుటంగాకన్పిస్తాయి.

రోజల్లా కష్టపడిపనిచేసి విశ్రాంతి సమయాలలో యీ యువకులు తమ వినోదమందిరంలో హాయిగా కాలక్షేపం చేస్తారు. ఈ వినోదమందిరంలో అన్నిరకాల క్రీడా వస్తువులు,వార్తాపత్రికలు, యితరరకాల పత్రికలు సరఫరా చేయబడతాయి. వర్తమాన ప్రపంచవ్యవహారాలనుగురించి అడపాదడపాచర్చలు, ఉపన్యాసాలుఏర్పాటు చేయబడుతూఉంటాయి. ఈయూనిట్‌లో యించుమించు ప్రతిఒక్కరికీ స్వంతరేడియో ఉంది. ఆర్డినాన్సుదళంలోని యువకులు విధ్యుక్త ధర్మ నిర్వహణలో ఎంతటి శ్రద్ధాసక్తులు ప్రదర్శిస్తారో విశ్రాంతిసమయాలలో అతిథులను ఆదరించడంలో అంతటి శ్రద్ధాసక్తులూ ప్రదర్శిస్తారు. ఈ యూనిటు శాలూకు సిబ్బంది సమితి అత్యవసర సైన్యంలో ఒక ఏడాదిపాటు పనిచేసి యీసంవత్సరంలో స్వదేశానికి తిరిగి రాబోతున్నారు.

గ్రామసేవకుడు బహుళార్థ సాధకుడైనకార్యకర్త. ఈ కార్యకర్త తనపాత్రను సక్రమంగా నిర్వహించగలగాలంటే, అతనికి సర్వతోముఖమైన సమగ్రశిక్షణ యివ్వడం అవసరం. భువనేశ్వర్ శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందుతున్న గ్రామ సేవకుల బృందాన్ని చిత్రంలో చూడవచ్చును. ఇటువంటి శిక్షణ కేంద్రాలు దేశములో అనేకం నెలకొల్పబడ్డాయి.

## లేఖావళి

### సివిల్ కోర్టులకు వేసవి సెలవులు

ఆర్యా!

సివిల్ కోర్టులలో పని ప్రశాంతముగా జరుగవలసి యుండును. ఈ కారణమున కోర్టులకు సెలవులిస్తారు. ఇది న్యాయమూర్తులకే కాదు న్యాయవాదులకును, కక్షిదారులకును,సాక్షులకును సౌలభ్యముగా నుండవలెనని ఏర్పాటు చేయబడినది. గాని ఈ సెలవులిచ్చుటలో ఉత్తమ మధ్యమ కనీసములగు తరగతులేర్పాటు చేయబడినవి. ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టుకు ఎనిమిది వారములు జిల్లా కోర్టులకు 7 వారములు మునసబు కోర్టులకు 35 రోజులు, హైకోర్టు, డిస్ట్రిక్టు కోర్టులు ఆరుద్ర కార్తి ప్రవేశించు రోజునను, మునసబు కోర్టు మధ్య రోహిణి మండువేసంగిలోను తీయవలెనట. ఇది చూడగా ప్రజాప్రభుత్వములో కూడా సరి సమానత్వము లేదని తెలియుచున్నది. ఉష్ణోగ్రత మునసబు కోర్టులలో పనిచేయు మనిషిపైనకూడా శ్రమ పెట్టును. ప్రశాంతి సౌఖ్యములు ఉన్నత న్యాయస్థానములలో పనిచేయువారికి కావలెనే దిగువ కోర్టుల సంబంధీకులకు కూడా కావలెను. ఒక నాగరిక వ్యక్తి మునసబు కోర్టులలోని సాక్షిగాను, కక్షిదారుగానున్న మాత్రముచేత కష్టములకేల పాల్పడవలెను. ప్రస్తుత స్థితిలో కొంత సవరణచేయుట అవసరముగ కనుపించుచున్నది. మునసబు కోర్టులలోకూడా పూర్వపు తెలంగాణాలోవలె 6 వారముల సెలవు లిచ్చుటయు అవి 8వ మేనుండి ప్రారంభించి 18 జూన్ వరకు అంతము చేయుటయు జరుగవలెను. ఇందువలన ఎండలు పోయిన తర్వాత అన్ని కోర్టులు తీసేరోజు ఒకటే ఉండగలదు. మొదటి ఎండలలో ఉష్ణము కొంచెం తక్కువగా నుండును. రోహిణిలో వర్ణనాతీతమైన వేడియుండును, కృత్తిక 11వ మే తేదీన ప్రారంభం కాగలదు. అప్పటినుండి ఎండలు తీవ్రతరములు కాగలవు. 28 ఏప్రియల్ నాటికే మునసబు కోర్టులు మూయక ఇంకొక 10 రోజులు పొడిగించినట్లైన ఈ సౌలభ్యమేర్పడగలదు.

అనుభవజ్ఞులగు న్యాయమూర్తులు న్యాయములు యోచించుదురుగాయని విశ్వసించుచున్నాను.

ఇట్లు
మాదిరాజు రామకోటేశ్వరరావు
అడ్వొకేటు.

### ఖమ్మం తాలూకా కాంగ్రెసు సమావేశం

ఖమ్మం, ఏప్రిల్ 22

ఖమ్మంతాలూకాకాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సమావేశం యిటీవల తాలూకాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ వెల్లంపల్లి రామచంద్రయ్య అధ్యక్షతన జరుపబడింది. శ్రీకోటపున్నయ్య(కార్యదర్శి) సభ్యులను ఆహ్వానించారు. జిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీహిరాలాల్ మోరియా సమావేశాన్ని ప్రారంభించారు.

శ్రీకోట పున్నయ్యగారు సభ్యుల ముందు తాలూకా పరిస్థితుల్ని విపులీకరించారు.

శ్రీ యుతులు చింతలరాములు గారు,దండాపుల్లయ్యగారు తదితరులు ప్రసంగించారు.

అధ్యక్షులు శ్రీరామ చంద్రయ్యగారు తాలూకాసంఘం తమవిధులను చక్కగా నిర్వర్తించడానికి అన్ని విధాలా సహకార సానుభూతులను ప్రజలనుండి, కార్యకర్తలనుండి అర్థించారు. అభివృద్ధి నిరోధక శక్తులను లెక్కచేయకుండా తప్పకముందుకు పోగలమన్నారు.

శ్రీ యస్. ఉపేంద్రయ్యగారివందన సమర్పణతో సమావేశం ముగిసింది.

## దేశంలో ఆహారపరిస్థితి

లోక్‌సభలో శ్రీ జైన్ ప్రకటన

కొత్తఢిల్లీ, ఏప్రిల్ 22

గతించిన సంవత్సరాలలో దేశంలో తృణ ధాన్యాలూ, పప్పుధాన్యాలూ, నూనె విత్తులూ, పత్తి, జనుపనార, చెరుకు వంటి ప్రధాన నగదు పంటల ఉత్పత్తి పెరుగుతూ వచ్చిందని కేంద్ర ఆహార వ్యవసాయ శాఖామంత్రి శ్రీ అజిత్‌ప్రసాద్ జైన్ లోక్‌సభలో ఒక ప్రకటన చేస్తూ పేర్కొన్నారు.

ఆయన ఇంకా యిలా అన్నారు:- బర్మాదేశంనుంచే ముఖ్యంగా బియ్యం దిగుమతి అవుతోంది. 1956వ సంవత్సరం ఒప్పందం క్రింద బర్మానుంచి 5 లక్షల టన్నులబియ్యం దిగుమతి కావలసి ఉంది. అయితే ఆ దేశంలో అనావృష్టి కారణంగా, బర్మా రెండున్నర లక్షల టన్నులకంటే ఎక్కువగా బియ్యం దిగుమతి చేయలేకపోయింది. అందువల్ల ఇతర దేశాలనుంచి బియ్యాన్ని దిగుమతి చేసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. 1958 జనవరి 1వ తేదీన దేశంలో 2,40000 టన్నుల బియ్యం నిలవ ఉంది.

ఈ ఏడాది మొదటి 8, 9 నెలలలోనూ 17 లక్షల టన్నుల గోధుమ దిగుమతి అవుతుంది. గోధుమ దిగుమతులను గురించి అమెరికాతో మరొక ఒప్పందం కుదుర్చుకోబడుతుంది.

రాష్ట్రాలకు బియ్యంసరఫరా

1. మధ్యప్రదేశ్,ఒరిస్సారాష్ట్రాలు తమ అవసరాలను తామే తీర్చుకుంటున్నాయి. 2. బొంబాయి రాష్ట్రపు అవసరాలను లెక్కకట్టడం పూర్తి అయింది. వీలైనంతవరకూ ఆ అవసరాలను తీర్చడం జరుగుతుంది. 3. వీహారు రాష్ట్రంలో వరి పంట నూటికి 40 వంతులు దెబ్బతిన్నది. ఆ రాష్ట్రానికి బియ్యాన్ని సరఫరా చేయజాలకపోయినా, గోధుమను సరఫరా చేయడం జరుగుతుంది. ఆదివాసి ప్రాంతాలకూ, పారిశ్రామిక ప్రాంతాలకూ మాత్రం కొద్ది మొత్తాలలో బియ్యం సరఫరా చేయబడుతుంది. 4. పశ్చిమ బెంగాలు రాష్ట్రంలో ఆహారధాన్యాల కొరత ఏడులక్షల టన్నులని అంచనా వేయబడింది. ఐదారు లక్షల టన్నుల గోధుమ, ఒకటిన్నర లక్షల టన్నుల బియ్యమూ ఆ రాష్ట్రానికి సరఫరా చేయబడతాయి.

## కుష్ఠువ్యాధి నిరోధానికి కృషి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22

రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ నిన్న యిక్కడ హింద్ కుష్ఠునివారణ సంఘ వార్షిక సర్వ సభ్య సమావేశములో ప్రసంగిస్తూ యిప్పుడు కుష్ఠు వ్యాధి నివారింపగల రోగం కావడం చాలసంతోషకరమనీ, మనదేశంనుండి కుష్ఠురోగాన్ని పారద్రోలాలనే సంకల్పంతో యువక డాక్టర్లు, సాంఘిక సేవకులూ కృషి చేయాలని అన్నారు.

సంఘ అధ్యక్షురాలు శ్రీమతి రాజకుమారి అమృత కౌర్ ప్రసంగిస్తూ దేశంలో కుష్ఠు నిరోధమనే ఈ పెద్ద సమస్య పరిష్కారానికి కేంద్ర సమన్వయ సంఘాన్ని ఏర్పాటు చేయడం అవసరమన్నారు.

## భారత విద్యార్థుల 'స్కాట్లెండు' పర్యటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22

ఈస్టర్ సెలవల సందర్భంగా స్కాట్లెండును సందర్శించేటానికై దూరదేశ విద్యార్థులకొరకు ఏర్పాటు చేయబడిన ఒక కార్యక్రమంలో 20 దేశాలకు చెందిన 42 గురువిద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో ముగురు భారతీయులు కూడా ఉన్నారు. తపర్యటన కార్యక్రమం ఇటీవలే పూర్తిఅయి వారందరూ ఇంగ్లండు తిరిగివచ్చారు. స్కాట్లెండులోవారు చారిత్రాత్మక ప్రాంతాలను ఎడింబరోదుర్గం. హోలీరూడ్ ప్యాలెస్, పోర్టువంతెన, సర్ వాల్టర్ స్కాట్ జన్మస్థలం మొదలైన వాటిని సందర్శించారు. అతిథుల కొరకై స్కాట్లెండుకు సంబంధించిన ఫిల్ములు, స్కాటిష్‌నృత్యాలు,గీతాలు ప్రదర్శించబడినాయి. ఈ కార్యక్రమములో పాల్గొన్న భారతీయులు ఇ. ఎఫ్. ఎస్. రిబిరో. జి. ఎం. సత్యేంద్రన్, డి. విద్యాన్ అనేవారు.

### గ్రామదాన సభ

నాగర్‌కర్నూలు, ఏప్రిల్ 22

నాగర్‌కర్నూలు తాలూకా తిర్మలాపురం గ్రామములో బహిరంగసభ 16-4-58 బుధవారం శ్రీ పి. రామచంద్రయ్యగారి అధ్యక్షతన జరిగినది. సమావేశమునకు 400 మంది ప్రజలు విచ్చేసిరి. గ్రామదాన ఉద్యమాన్ని ఆశయాల గురించి శ్రీ జి.వి. సుబ్బారావు ఉపన్యసించిరి. గ్రామ వ్యవస్థ బాగుపడవలెననిన గ్రామదానము తప్ప ఇంక వేరేమార్గములేదు. గ్రామస్థులు ఈ మంచి కార్యానికి పోటీపడి ముందుకు రావాలని కాలం మారిందని శ్రీ పి. మహేంద్రనాథ్ యం. యల్. ఏ. గారు ఉపన్యసించిరి. రాజకీయ స్వార్థాలకు గ్రామదానము సరియైన సమాధానము చెప్పగలదని శ్రీ ఆర్. సత్యనారాయణగారు ఉపన్యసించిరి. శ్రీ వైద్యగోపాల్‌గారి కృతజ్ఞతాభివందనములతో సభ ముగిసింది.

### ఎథిలీన్ డైక్లోరైడ్ కార్బన్ టెట్రాక్లోరైడ్ ప్రమాణం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22

ఆహార ధాన్యాలకు ఇతర ఉత్పత్తులకు పొగ చేయడానికి ఉపయోగించే ఎథిలీన్ డైక్లోరైడ్ కార్బన్ టెట్రాక్లోరైడ్‌కు భారత ప్రమాణీకరణ సంస్థ ఒక ప్రమాణాన్ని ప్రచురించింది.

ఈ ప్రమాణం ప్రతులు కావలసిన వారున్యూఢిల్లీ, బొంబాయి, కలకత్తా, మద్రాసులలోని భారత ప్రమాణీకరణ సంస్థ కార్యాలయాలకు వ్రాసి తెప్పించుకోవచ్చును.

కేంద్ర ఆర్థికశాఖ ఉపమంత్రి శ్రీ వి. ఆర్. భగత్, శ్రీ బ్రహ్మప్రకాశ్‌ల గౌరవార్థం శ్రీ ఎన్. దుర్గయ్య యింట జరిగిన విందుకు యాదవసంఘ ప్రముఖ సభ్యులు హాజరైనారు.


కావలెను

సికింద్రాబాద్‌లో ముఖ్యంగా మారేడుపల్లి సరిహద్దులలో ఒక మంచి బంగళా వసతికొరకు 1958 సంవత్సరమే నెలలో దీర్ఘకాలపు ఒడంబడికమీద కావలెను. సంప్రదించండి:

వజీర్‌సుల్తాన్ టొబాకో కం. లిమిటెడ్
పోస్టుబాక్స్ నె. 126, హైదరాబాద్.

నేటి రాత్రి నేటి రాత్రి
క్రిక్కిరిసిన ప్రేక్షకులతో నడుచుచున్నది.
జెమినివారి
'రాజ్ తిలక్'
(హిందీ)
తా॥ వైజయంతిమాల, పద్మిని, గణేశ్, ఆగ, పద్మి, ప్రాణ్.
ప్రభాత్ హైద్రాబాద్
మినర్వా సికింద్రాబాద్
ప్రతిరోజు 2 ఆటలు: 6-15; 9-30 గం॥
BAHAR.

10 వారము
బసంత్ పిక్చర్స్ వారి
శ్రీరామభక్త హనుమాన్
(తెలుగు)
చి